VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER QEAC No. E334
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
91(40) 27628104, 27674007
victoria.ashoknagar@gmail.com
www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4, BESIDE OLD POLICE STATION, CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 325, పేజీలు - 08
సోమవారం, మార్చి 11, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




## అభ్యర్థుల కోసం బీఆర్ఎస్ తంటాలు

### - పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ ఇస్తుందా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ బీఆర్ఎస్‌కు అభ్యర్థులు కరువయ్యారు. రోజురోజుకూ పార్టీని వీడుతున్న వారు మాత్రం పెరిగారు. సిట్టింగ్ ఎంపీల్లో ఓడిపోతామనే భయం, కిందిస్థాయిలో కాంగ్రెస్ జోష్ కనబడుతుండటంతో ఆశావహుల్లో నైరాశ్యం నెలకొన్నది. కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగి తెలంగాణ భవన్‌లో సమీక్షల మీద సమీక్షలు నిర్వహిస్తున్నా నాయకులు, కార్యకర్తల్లో ధైర్యం నింపలేక పోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తర్వాత గులాబీ దళంలో ఓటమి భయం పుట్టిందా? అంటే ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అవుననే చెప్పాలి. లోక్‌సభ ఎన్నికల్లో ఎదురైన ఊహించని ఓటమి నుంచి బీఆర్ఎస్ నేతలు ఇంకా తేరుకోలేదు. అందుకేనేమో కొందరు నేతలు త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో కూడా పోటీ చేయడానికి ముందుకు రావట్లేదు. మరికొందరు చివరి క్షణంలో తాను పోటీ చేయనని వెల్లడిస్తున్నారు. దానికి తోడుగా పార్టీ వీడుతున్న నేతల సంఖ్య కూడా రోజురోజుకు అధికం అవుతోంది.

#### టిక్కెట్ అడిగిన వాళ్లు కూడా వద్దంటున్నారు

ఇటీవలి వరకూ నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగేందుకు ఉవ్విళ్లూరిన శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి ఇప్పుడు పోటీకి నో అంటున్నారు. ఇదే విషయాన్ని ఆయన కేసీఆర్‌కు స్పష్టం చేసినట్టు తెలిసింది. చేవెళ్ల నుంచి సిట్టింగ్ ఎంపీగా ఉన్న గడ్డం రంజిత్‌రెడ్డికి మరోసారి టిక్కెట్ ఇస్తున్నామంటూ మొదట్లోనే గులాబీ పార్టీ ప్రకటించింది. అయితే మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సతీమణి, వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరటంతో చేవెళ్లలో రాజకీయ సమీకరణాలు మారాయి. అందువల్ల తాను చేవెళ్ల నుంచి పోటీ చేయలేనంటూ రంజిత్, కేసీఆర్‌కు తెలిపినట్టు సమాచారం. దుండిగల్‌లో భవనాల కూల్చివేత నేపథ్యంలో మల్కాజ్‌గిరి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కుమారుడు డాక్టర్ భద్రారెడ్డి ఇప్పుడు మనసు మార్చుకున్నారు. ఖమ్మం నుంచి సిట్టింగ్ ఎంపీగా ఉన్న నామా నాగేశ్వరరావు ఇప్పుడు ఖర్చు భరించటం కష్టమని వాపోతున్నారు. ఇదే పరిస్థితి సికింద్రాబాద్‌లోనూ కనిపిస్తోంది. అక్కడి నుంచి బీఆర్ఎస్ టిక్కెట్ కోసం ఎదురు చూసిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కుమారుడు సాయికిరణ్%ూ% ఇప్పుడు వెనుకంజ వేస్తున్నారు. తనకు అత్యంత దగ్గరగా ఉండే ముఖ్యులను ఎంపీ స్థానాల నుంచి పోటీ చేయాలని కేసీఆర్ అడుగుతున్నారు. నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి నుంచి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, మల్కాజిగిరి నుంచి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, వరంగల్ నుంచి ఎర్రోళ్ల శ్రీనివాస్ లేదా గ్యాదరి బాలమల్లు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ లేదా కాసాని వీరేశ్‌లను పోటీకి కేసీఆర్ ఒప్పించినట్టు తెలుస్తోంది.

#### కీలక నేతలంతా పార్టీ మార్పు

కొందరు ఎమ్మెల్యేలైతే పార్టీ కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం లేదు. ఒకప్పుడు బీఆర్ఎస్ టికెట్ దొరికితే చాలనకున్న నేతలు కూడా ఇప్పుడు పార్టీ తరపు లోక్‌సభ బరిలో నిలబడానికి మొరాయిస్తున్నారు. వీరిలో కొందరు కీలక

6లో ▶

## కాంగ్రెస్‌కు హ్యాండిచ్చిన దీదీ

### - లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ



**కలకత్తా (ప్రశ్న న్యూస్)** దేశంలో ఎన్నికల కోలాహలం నెలకొంది. ఇంకో రెండు మూడు రోజుల్లో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కాబోతోంది. ఈ నెల 13 లేదా 14 తేదీల్లో ఈ షెడ్యూల్‌ను విడుదల చేయడానికి కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటోంది. మే చివరి వారం నాటికి కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మంగా తీసుకుంటోన్నాయి అన్ని పార్టీలు. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి భారతీయ జనతా పార్టీ సారథ్యంలో ఎన్డీఏ ఈ సారి గద్దెనెక్కడానికి ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. దీనికి అనుగుణంగా వ్యూహ, ప్రతివ్యూహాలను

6లో ▶

## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

### - బీజేపీలోకి మరో నలుగురు కీలక నేతలు




**హైదరాబాద్ / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలంగాణలో రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది. ఓవైపు ప్రధాన పార్టీలన్నీ గెలుపుగుర్రాలకు ప్రకటించే పనిలో నిమగ్నవుతుంటే మరోవైపు జంపింగ్ జపాంగుల పర్వం కూడా గట్టిగానే నడుస్తోంది. ప్రధానంగా ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ నుంచి నేతల వలసలు ఎక్కువగా నడుస్తున్నాయి. మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలంతా ఒక్కొక్కరిగా కారు దిగుతున్నారు. అందులో కొందరు హస్తంతో దోస్తీ కడుతుంటే మరికొందరు కాషాయ కండువా కప్పుకుంటున్నారు. ఇప్పటికే కొంత మంది అధికార కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటుంటే ఇక కొందరు మాత్రం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని నమ్ముకుంటున్నారు. ఈ క్రమంలోనే మరో నలుగురు బీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరారు. మహబూబాబాద్, ఆదిలాబాద్ మాజీ ఎంపీలైన సీతారాం నాయక్,

6లో ▶

## పట్టాలు తప్పిన ప్యాసింజర్ రైలు

### - కొత్తవలస స్టేషన్ వద్ద ఘటన
### - ఎవరికీ గాయాలు కాలేదన్న అధికారులు



**విజయనగరం (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పింది. విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గంలోని కొత్తవలస రైల్వే స్టేషన్ వద్ద ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పింది. విశాఖపట్నం నుంచి భవానీపట్న వెళ్లే స్పెషల్ ప్యాసింజర్ ట్రైన్ కొత్తవలస స్టేషన్‌లో

6లో ▶

## తుప్పు పట్టిన సైకిల్ తొక్కడానికే చంద్రబాబు పొత్తులు

### - సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు

**బాపట్ల (ప్రశ్న న్యూస్)** ఏపీలో జరగబోతున్న సంగ్రామంలో పేదవాడికి అండగా నిలిచేందుకు అంతా సిద్ధంగా ఉండాలని సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. జగన్ ను ఓడించేందుకు కూటమి, జగన్‌ను గెలిపించేందుకు మీరు చేస్తున్న పోరాటంలో అంతిమ విజయం తమదేనన్నారు. బాపట్ల జిల్లా మేదరమెట్లలో వైసీపీ ఆదివారం నిర్వహించిన సిద్ధం భారీ బహిరంగ సభలో పాల్గొన్న సీఎం జగన్ ఎన్నికల కోసం బీజేపీ, జనసేన పార్టీలతో చంద్రబాబు పెట్టుకుంటున్న పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ప్రజలతో పొత్తుగా ఎన్నికలకు వెళ్తుంటే,

6లో ▶





## కాంగ్రెస్‌లో మళ్లీ కయ్యం

### - వీ హనుమంత రావు కంటతడి
### - భట్టి విక్రమార్కపై సంచలన ఆరోపణలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ మాంచి జోష్‌లో ఉంది. హస్తం నేతలంతా పాతకక్షలన్నీ మర్చిపోయి ఐకమత్యంతో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే అదే ఐకమత్యంతో ప్రభుత్వాన్ని విజయవంతంగా నడిపిస్తున్నారు. ఇదే జోష్‌తో ఎలాంటి అసమ్మతికి చోటు లేకుండా ఈ లోక్ సభ ఎన్నికలకు వెళ్తారనుకునేలోపే మరోసారి కథ మొదటికొచ్చింది. మళ్లీ అసంతృప్తి జ్వాలలు మొదలయ్యాయి.

6లో ▶

## సిద్ధం సభలపై షర్మిల సంచలనం

### - సిద్ధం సభలపై వైఎస్ షర్మిల ఆరోపణలు - సిద్ధం సభల కోసం రూ.600 కోట్లు ఖర్చు - ఇదంతా ఎవరి డబ్బు అంటూ ప్రశ్నించిన షర్మిల



**అమరావతి (ప్రశ్న న్యూస్)** శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సిద్ధం పేరిట అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పేరిట నిర్వహిస్తున్న సభల మీద ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. సిద్ధం సభల కోసం ప్రభుత్వ ధనాన్ని ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ఒక్కో సిద్ధం సభకు రూ.90 కోట్ల వరకూ ఖర్చు చేస్తున్నారన్న వైఎస్ షర్మిల సిద్ధం సభల కోసం వైసీపీ ఏకంగా రూ.600 కోట్లు ఖర్చు పెట్టిందని విమర్శించారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడిన షర్మిల అధికార వైసీపీ, విపక్ష టీడీపీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సిద్ధం సభల కోసం రూ.600 కోట్లు ఖర్చు చేస్తున్నారని ఇదంతా ఎవరి డబ్బుని ప్రశ్నించారు. ఇదే సమయంలో వైసీపీ ప్రభుత్వంపై షర్మిల విమర్శలు

6లో ▶

## ఓడితే మగాడు కాదా.?

### - సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

కామారెడ్డి (ప్రశ్న న్యూస్) సీఎం రేవంత్ రెడ్డి ఇకనైనా చిల్లర మాటలు మాని హుందాగా ప్రవర్తించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తన సవాల్ కు స్పందించి మల్కాజిగిరిలో గెలిచి దమ్మేంటో నిరూపించుకోవాలని ఛాలెంజ్ చేశారు. ఆదివారం కామారెడ్డి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. 'ఎన్నికల్లో గెలిస్తే మగాడు. ఓడితే కాదా.? నా సవాల్ ను రేవంత్ రెడ్డి ఎందుకు స్వీకరించడం లేదు. మల్కాజిగిరిలో ఇద్దరం పోటీ చేద్దాం. ఎవరు మగాడో తేల్చుకుందాం. మా అయ్య పేరు కేసీఆర్. నేను ఉద్యమం చేసి



రాజకీయాల్లోకి వచ్చాను. అంతేకానీ

6లో ▶

## బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తుపై వీడిన సందిగ్ధత

### - మాయావతి అంగీకారంతో లైన్ క్లియర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీతో పొత్తుకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి ఒప్పుకోలేదంటూ వస్తున్న వార్తలకు బీఎస్పీ తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెరదించారు. 'తెలంగాణ ప్రజలకు గొప్ప శుభవార్త !' అంటూ ట్విట్టర్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. పొత్తుకు మాయావతి ఒకే చెప్పిందని అన్నారు. 'బీఎస్పీ - బీఆర్ఎస్ కూటమి చర్చలపై ఏర్పడిన సందిగ్ధానికి బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్జీ మాయావతి గారు కొద్దిసేపటి క్రితమే తెరదించారు. ప్రస్తుతం బీఆరెస్ పార్టీ దేశంలో ఏ కూటమిలో లేనందున, బీఎస్పీకి ఆ పార్టీతో పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో కలసి పనిచేయడానికి మాయవతి గారు అనుమతించారని బీఎస్పీ హై కమాండ్ తెలిపింది. త్వరలోనే పొత్తు విషయంలో తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి సమక్షంలో చర్చలు జరుగుతాయి. ఈ చర్చలకు

6లో ▶



## నెక్స్ట్ సీఎం నేనే.. ఇట్స్ మై ఛాలెంజ్

### - కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి

**కామారెడ్డి (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయాలు మామూలుగా లేవు. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రధాన పార్టీలు దూకుడు పెంచాయి. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తల నుంచి ముఖ్య నాయకుల వరకు సంసిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఓవైపు అధికార ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తుంటే మరోవైపు బీజేపీ నేతల ఛాలెంజ్‌లు ఆసక్తిని అంతకంతకు పెంచుతున్నాయి. కాగా ఇప్పటికే బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కూమార్ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ లోక్ సభ ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానంటూ

6లో ▶



## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత



**పాలేరు ( ప్రశ్న న్యూస్ )** అక్రమంగా తరలించేందుకు డీసీఎం వాహనంలో లోడ్ చేస్తున్న 80 క్వింటాళ్ల పిడిఎస్(రేషన్) బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు మాటు వేసి పట్టుకున్నారు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన మడికంటి రాము చుట్టుపక్కల గ్రామాల్లో,తండాల్లో కొనుగోలు చేసిన పిడిఎస్ బియ్యాన్ని గోపాలపురం శివారులోని ఓ ఇంట్లో నిలువ చేశాడు.ఖమ్మం నగరంలోని ఆత్మకూరి జగదీశ్ అనే వ్యాపారికి తరలించేందుకు డీసీఎంలో బియ్యం బస్తాలు లోడ్ వేస్తుండగా తెల్లవారుజామున స్థానిక పోలీసులతో కలిసి దాడులు నిర్వహించి పట్టుకున్నారు.వాహనాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించి నిందితుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుండె పోటుతో రాధా కృష్ణ మృతి



**పాలేరు ( ప్రశ్న న్యూస్)** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న రాధా కృష్ణ (35) గుండె పోటుతో మృతి చెందారు.ఆదివారం సెలవు దినం కావడంతో తన ఇంట్లో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపిన ఆయన మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా కుప్పకూలారు.గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించాడు.ఇటీవల రాధా కృష్ణ డిప్యూటేషన్ పై ఖమ్మం నగరంలోని జిల్లా సహాయ కలెక్టర్ స్థానిక సంస్థల కార్యాలయంకి బదిలీ పై వెళ్ళిన సంగతి తెలిసిందే. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.కుటుంబ సభ్యులు,బంధువులు రోదిస్తున్న తీరు పలువురిని కంట తడి పెట్టించింది.

## నేడు యాదాద్రికి సీఎం రేవంత్ రెడ్డి

**- బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవంలో పాల్గొననున్న సీఎం**



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నేడు యాదాద్రికి సీఎం రేవంత్ రెడ్డి హాజరవనున్నారు. ఉదయం 8.45 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరి 9 గంటలకు యాదగిరిగుట్టకు చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గం ద్వారా 9.30 గంటలకు యాదాద్రి ఆలయానికి చేరుకుంటారు. బ్రహ్మోత్సవాల ప్రారంభ పూజలలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి 10.30 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 11 గంటలకు హెలికాప్టర్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుంచి తిరిగి భద్రాచలం, మణుగూరులో జరిగే కార్యక్రమాలలో పాల్గొననున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మరి కొంతమంది మంత్రులు సైతం హాజరు అవ్వనున్నారు

## బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి: ఈవో రామకృష్ణరావు



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదాద్రి ఆలయ ఈఓ రామకృష్ణారావు మీడియా సమావేశం నిర్వహించారు. ఒకకోటి అరవై లక్షల రూపాయలతో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసామని తెలిపారు.భక్తులకు కావాల్సిన మౌలిక వసతులు, విద్యుత్ దీపాల అలంకరణ, పూల అలంకరణ, ఆలయ మాడ వీధిలో కళ్యాణ మండప ఏర్పాట్లు, ధార్మిక సంగీత సాహిత్య మహాసభలు, ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మార్చి 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు.21న.ఉదయం.10.00.గంటలకుశ్రీస్వామివారికి అష్టోత్తర శతఘటాభిషేకం.రాత్రి.9.00.గ:లకు.శ్రీస్వామివారికిశృంగార డోలోత్సవం ఉత్సవ సమాప్తి అవుతాయన్నారు.మార్చి నెల 11వ తేదీ నుండి వచ్చేనెల 21 తేదీ వరకు ఆలయంలో నిర్వహించే ఆర్జిత సేవలు, సుదర్శననారసింహ హోమం, నిత్య కళ్యాణం, శాశ్వత బ్రహ్మోత్సవాలను తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# హద్దుదాటుతున్న విమర్శలు

## సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో మార్ఫింగ్ ఫోటోలు







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయం రూపు మార్చుకుంది. నిన్నటివరకు కేవలం విమర్శలు ప్రతివిమర్శలు, ఆరోపణలు ప్రత్యారోపణలు, సవాళ్లు అన్నట్టుగానే నడిచింది. కానీ లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విమర్శల్లో పదును పెంచటమే కాకుండా వ్యక్తిగత దూషణలకు కూడా తెరలేపాయి పార్టీలు. ఈ క్రమంలో సోషల్ మీడియా వేదికగా అధికారిక ఖాతాల్లో ప్రత్యర్థి పార్టీల నేతలపై దుమ్మెత్తిపోయటమే కాకుండా వారి ఫోటోలను మార్ఫింగ్ చేసి మరీ కించపరిచే ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల ఫోటోలతో ఓ పోస్టర్‌ను తయారు చేసి కారు చౌక గ్యాంగ్ అనే పేరు పెట్టి సోషల్ మీడియాల్లో పోస్ట్ చేసింది కాంగ్రెస్. అందుకు కౌంటర్‌గా బీఆర్ఎస్ కూడా వాళ్ల పంథాలోనే వెళ్తూ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, రాజీవ్ గాంధీ ఫోటోలను మార్ఫింగ్ చేసి ఓ పోస్ట్ పెట్టింది."తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడిన కేసీఆర్ మీద ఈ చిల్లర మార్ఫింగ్‌లు ఆపురా అని చిలక్కి చెప్పినట్టు చెప్పాము! ఆపకపోతే మీ సోనియా, రాహుల్ మీద ఇంతకంటే ఎక్కువ మార్ఫింగ్ చేయగలం అని కూడా హెచ్చరించాం. అయినా కుక్క తోక వంకర అన్నట్టు మీరు వినరు కదా ఇక అనుభవించండి!. ఒకప్పుడు ఇటలీలో బార్ డ్యాన్సులు చేసుకునే బాపతి ఎవరో మేము చెప్పనవసరం లేదు తాగిన మైకంలో ట్రాప్ చేసిన సంగతి ప్రపంచమంతా తెలుసు ఇంకా ఎక్కువ చేస్తే ఫుల్ వీడియో పంపిస్తాం. కక్కలేక మింగలేక సస్తారు!" అంటూ పోస్ట్ చేసింది బీఆర్ఎస్. ఈ పోస్టుకు తోడుగా సోనియా గాంధీ, రాజీవ్ గాంధీ ఫోటోలను మార్ఫింగ్ చేసిన పోస్టర్‌ను బార్ డ్యాన్సర్ పార్టీ పేరుతో విడుదల చేసింది బీఆర్ఎస్.అయితే అంతకు ముందు కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాము ఇచ్చామన్నట్టు చెప్పుకోడానికి సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గుండాలి అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను పార్టీ అధికారిక ఖాతాలో పోస్ట్ చేసింది.

కాగా ఆ పోస్ట్‌కు కౌంటర్‌గా కాంగ్రెస్ పార్టీ ఓ పోస్టర్‌ను తయారు చేసి మరీ వేసింది. "కారు చౌక మాటలు మాట్లాడి కాస్టిగా దోచిన ఈ కల్వకుంట్ల గ్యాంగ్ కథ ఎలా ఉంటదంటే చేసింది ఏమి లేకున్నా మంచి పనులు చేస్తే అవి మేము చేసినవే అనుడు వాళ్ల చెడ్డ పనుల్లన్ని మంది నెత్తులకు రుద్దుడు.! మీరు మంచి పనులు చేసుంటే ప్రజలే మిమ్ముల నెత్తిన పెట్టుకుందురు ఇలా నెత్తి గొరిగి పంపకుందురు.! ఇకనైనా గా చౌకబారు మాటలు, చౌకబారు వేషాలు మాని ఒక చక్కని ప్రతిపక్షంగా ఉండనికే ప్రయత్నించండి లేదంటే ఆ హోదా కూడా గల్లంతై గల్లికీ పరిమితం కాగలరు.! జర భద్రం.!" అంటూ పోస్టు రాసి దానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సంతోష్ రావు ఫోటోలతో కారు చౌక గ్యాంగ్ అంటూ పోస్టర్ విడుదల చేశారు.మరి ఈ మార్ఫింగ్ ఫోటోలు విడుదల చేయటం, ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలు చేసుకోవటమనే ప్రక్రియ ఇంకేంత దూరం వెళ్తుందన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇలా వ్యక్తిగత దూషణలు కాకుండా రెండు పార్టీలు హుందాగా వ్యవహరిస్తూ ఆరోగ్యకరమైన రాజకీయాలు చేయాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. కానీ ఇది ఎంత వరకు వెళ్తుందో చూడాలి మరి.

## మెజారిటీ ఉంటే.. హిందువులకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవచ్చు: బీజేపీ ఎంపీ



బెంగళూరు: కర్ణాటకకు చెందిన బీజేపీ ఎంపీ అనంతకుమార్ హెగ్డే వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్‌తోపాటు రాష్ట్రాల్లో బీజేపీకి మెజారిటీ ఉంటే, హిందువులకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవచ్చని అన్నారు. శనివారం ఉత్తర కన్నడ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో అనంతకుమార్ హెగ్డే మాట్లాడారు. హిందువులకు అనుకూలంగా రాజ్యాంగ సవరణ ఎలా సాధ్యమవుతుందో అన్నది వివరించారు. 'ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లోక్‌సభలో మెజారిటీ ఓట్లతో ఇది జరగదు. లోక్‌సభ, రాజ్యసభతో పాటు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలలో మూడింట రెండొంతుల మెజారిటీ మాకు (బీజేపీకి) అవసరం' అని మాజీ కేంద్ర మంత్రి అయిన ఆయన అన్నారు. కాగా, పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ని ప్రవేశపెట్టేందుకు రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు సాధించాల్సిన అవసరం ఉందని ఎంపీ అనంతకుమార్ హెగ్డే తెలిపారు. 'సీఏఏను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సుప్రీం కోర్టులో కూడా దీనిపై పోరాడారు. మేం దానిని లోక్‌సభలో ఆమోదించాం. రాజ్యసభలో కూడా దానిని రద్దు చేయగలిగాం. కానీ రాష్ట్రాల నుంచి ఎటువంటి ఒప్పందం లేదు. అందుకే దానిని అమలు చేయలేకపోయాం' అని అన్నారు. సీఏఏ ఆమోదం పొందకపోతే దేశంలో శాంతిభద్రతలు మన చేతుల్లో ఉండవని, దేశద్రోహులకు వేదిక అవుతుందని అన్నారు.

## ఒంటరిగా వచ్చే ధైర్యం లేక పొత్తులు : మంత్రి అంబటి



అమరావతి : టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేక పొత్తులతో వస్తున్నారని ఏపీ జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. బాపట్ల జిల్లా అద్దంకి మేదరమెట్లలో ఆదివారం వైసీపీ సిద్ధం చివరి సభలో ఆయన మాట్లాడారు. 14 ఏండ్లుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ప్రజలకు ఒక్క మేలు చేయలేరని విమర్శించారు. మూడు పార్టీలు టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి వస్తే ఎన్నికల్లో సముద్రంలో విసిరి సముద్రంలో ముంచేస్తామని పేర్కొన్నారు. ఎంతమందితో కలిసి వచ్చినా చంద్రబాబు ఓటమి ఖాయమని అన్నారు. . టీడీపీ నిర్వహిస్తున్న ' రా.. కదలిరా' కార్యక్రమానికి ఎవరూ రావడం లేదని వెల్లడించారు. ఇచ్చిన ప్రతి మాటను వైఎస్ జగన్ నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. ఏపీ ప్రజలను చంద్రబాబు మోసం చేశారని దుయ్యబట్టారు. కుటమి నిర్వహిస్తున్నది జెండా సభ కాదు.. జెండా ఎత్తేసే సభ అని వ్యాఖ్యనించారు. పవన్ సీఎం కావాలని కాపులు భావించగా చంద్రబాబు ప్లాన్ చేసి ఎంపీగా పోటీకి పంపిస్తున్నారని ఆరోపించారు.

## కాషాయ పార్టీని మట్టికరిపించడమే విపక్ష కూటమి లక్ష్యం : స్టాలిన్



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తమ కూటమి లోక్‌సభ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని డీఎంకే చీఫ్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 40 లోక్‌సభ నియోజకవర్గాల్లో స్టాలిన్ తమ అభ్యర్థిగా భావించి పార్టీ శ్రేణులు లోక్‌సభ ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాషాయ పార్టీని మట్టికరిపించేందుకు విపక్ష ఇండియా కూటమి లక్ష్యంగా ముందుకు సాగుతామని చెప్పారు.
బీజేపీ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండేందుకు వివిధ రాష్ట్రాల్లో పలు పార్టీలతో సంప్రదింపులు జరుగుతున్నాయని, సీట్ల సర్దుబాటు వివిధ రాష్ట్రాల్లో తుది దశకు చేరుకుందని స్టాలిన్ వివరించారు. ఇక తమిళనాడులో పాలక డీఎంకే విపక్ష ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలో సీట్ల సర్దుబాటును ఖరారు చేసింది. కాంగ్రెస్ 9 స్థానాల్లో పోటీ చేనుండగా, పాలక డీఎంకే 21 స్థానాల్లో బరిలో నిలవనుంది. ఎండీఎంకే, ఐయూఎంఎల్, కేఎండీకే ఒక్కో స్థానంలో పోటీ చేయనుండగా, వీసీకే, సీపీఎం, సీపీఐకి రెండేసి లోక్‌సభ స్థానాలను కేటాయించారు. పుదుచ్చేరిలోని ఒక లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ బరిలో నిలుస్తుంది. ఇక 2019 లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని కూటమి 38 స్థానాలను గెలుచుకుని ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ తాను పోటీ చేసిన 9 స్థానాల్లో ఏకంగా 8 స్థానాల్లో విజయం సాధించింది.

## ఏపీలో ఈనెల 17న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష.. హాల్ టికెట్లు విడుదల



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఈనెల 17న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు హాల్ టికెట్లను విడుదల చేశారు. రాష్ట్రంలోని వివిధ విభాగాల్లో మొత్తం 81 గ్రూప్-1 పోస్టుల భర్తీకి పరీక్షను నిర్వహిస్తున్నారు. జనవరి 28 వరకు ఆన్‌లైన్ లో దరఖాస్తులను స్వీకరించగా ఏపీ వ్యాప్తంగా లక్షా 48,881 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 18 జిల్లా కేంద్రాల్లోని పలు సెంటర్లలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పేపర్ 2 పరీక్షను నిర్వహించనున్నారు. అభ్యర్థులు తమ ఓటీపీఆర్ ఐడీ, పాస్‌వర్డ్, ఎంటర్ చేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సంబంధిత అధికారులు సూచించారు.

# మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## - రాష్ట్ర అధ్యక్షులు దేవయ్య పటేల్




**భద్రాచలం (ప్రశ్న న్యూస్)** మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో ఉన్న మున్నూరు కాపులు జనాభా శాతంలో అధిక భాగంలో ఉన్నామని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నిలో కూడా మున్నూరు కాపు సభ్యులకు తక్కువ సీట్లు కేటాయించారాన్నారు. రాష్ట్ర జనాభాల్లో కులాల ప్రాతికపదిన కులాల కార్పొరేషన్ లో ఏర్పాటు చేస్తే వారికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని, మున్నూరు కాపులకు మున్నూరు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని దేవయ్య పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలకు మంత్రులకు ప్రతి ఒక్కరికి వినతి పత్రం అందజేయటం జరిగిందని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మున్నూరు కాపులు ఓట్లు ద్వారానే ఈ రోజున కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో మున్నూరు కాపుల సంక్షేమం కోసం ఎలాంటి కృషి చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్ రెండు లక్షల 50 వేల కోట్లల్లో మున్నూరు కాపు కార్పొరేషన్ కి 5వేల కోట్ల రూపాయలు కేటాయించలేరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో మున్నూరు కాపులు జనాభాలో అధిక శాతం కలిగి ఉన్నారని, వీరు సామాన్య కుటుంబాలు చెందిన వారని, వీరులో నిరుద్యోగులు ఎక్కువ శాతం మంది ఉన్నారాన్నారు. వీరికి ఉపాధి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపించి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదువేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్, ఎడ్ల రవి పటేల్, బండి సంజయ్, బాలకృష్ణ పటేల్,దే శెట్టి శివ, రాయుడు పటేల్ ,వల్లల ప్రసాద్ రావు, రంగారావు, నాగ భూషణం, బాపట్ల మురళి, వరాల వేణు, తమ్మల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

# గోవింద్ పల్లి గ్రామంలో క్రికెట్ పోటీలు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల గోవింద్ పల్లి గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించిన గోవింద్ పల్లి యువకులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్పల్లి సిఐ బిక్షపతి, ఎస్సై వంశీకృష్ణారెడ్డి పాల్గొన్నారు. యువకులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఈ క్రీడలు శారీరకంగా మానసికంగా దృఢంగా అవటానికి ఉపయోగపడతాయని ఆయన అన్నారు.జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక గోల్ అంటూ ఏర్పాటు చేసి దాన్ని రీచ్ అవ్వడానికి ఎంతో కష్టపడాల్సి వస్తుంది జీవితంలో కూడా గట్టి సంకల్పంతో ప్రయత్నిస్తే సాదించవచ్చు. యువకులు తప్పుదారి పట్టకుండా సరైన మార్గంలో నడిచి జీవితం లో అనుకున్నది సాధించాలని ఆయన అన్నారు. ఇక చూసుకుంటే పొద్దుందాక డ్యూటీ లు చేసిన ఉద్యోగ ధర్మం లో బాధ్యతలు నిర్వహిస్తున్న పోలీసులకి సెలవు అంటూ ఉండకపోవడం 24 గంటలు ఆన్ డ్యూటీ లో ఉండడం వల్ల మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ కార్యక్రమానికి పిలిచిన వాళ్లకు కృతజ్ఞతలు తెలిపి ఆటవిడుపుగా కొద్దిసేపు ఆటగాళ్లతో క్రికెట్ బ్యాట్ పట్టి ఆటలు ఆడి మానసిక విశ్రాంతి పొందారు.

# అమీత్ షా బహిరంగ సభను విజయవంతం చేయాలి



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో శక్తి కేంద్రాల ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, పదాధికారులు 12వ తేదీన హైదరాబాద్ రానున్న కేంద్ర హోం శాఖ మంత్రి అమీషా హైదరాబాద్ కి వస్తున్న సందర్భంలో అందరూ తప్పకుండా వెళ్లి విజయవంతం చేయాలని ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్, రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నక్క రాజేష్ మాట్లాడుతూ హైదరాబాదులో జరుగుతున్న పదాధికారుల సభను విజయవంతం చేసి రానున్న ఎంపీ ఎలక్షన్లో 400 పై సీట్లను సాధించే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిర్ర మైపాల్ యాదవ్, నరేష్ గౌడ్, పాల్తి గంగాదాస్, చిలుక మహేష్, కర్క బాల్రెడ్డి రాజమల్లు, గోలి రాజేశ్వర్, నల్ల పెంటన్న, మేతరి నారాయణ, శక్తి కేంద్రాల ఇన్చార్జులు బూత్ కమిటీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బ్లాస్టింగ్ సామాగ్రి నిల్వపై ఎస్ఓటి పోలీసుల దాడులు



**కీసర (ప్రశ్నన్యూస్)** అక్రమ బ్లాస్టింగ్ సామాగ్రి కల్గిఉన్నాడన్న పక్కా సమాచారం మేరకు మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులు కీసర పోలీసుల సహకారంతో కీసర పీఎస్ పరిధిలోని రాంపల్లి గ్రామంలో అక్రమంగా ఎటువంటి లైసెన్స్ లేకుండా చట్టవిరుద్ధంగా తన ఇంట్లో బ్లాస్టింగ్ సామాగ్రిని నిల్వ ఉంచిన నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడు పల్లపు సురేష్ ని అదుపులోకి తీసుకొని, నిందితుని వద్ద నుండి బ్లాస్టింగ్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.


# అక్రమ బ్లాస్టింగ్ సామాగ్రి నిల్వపై ఎస్ఓటి పోలీసుల దాడులు





కీసర (ప్రశ్నన్యూస్) అక్రమ బ్లాస్టింగ్ సామాగ్రి కల్గిఉన్నాడన్న పక్కా సమాచారం మేరకు మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులు కీసర పోలీసుల సహకారంతో కీసర పీఎస్ పరిధిలోని రాంపల్లి గ్రామంలో అక్రమంగా ఎటువంటి లైసెన్స్ లేకుండా చట్టవిరుద్ధంగా తన ఇంట్లో బ్లాస్టింగ్ సామాగ్రిని నిల్వ ఉంచిన నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడు పల్లపు సురేష్ ని అదుపులోకి తీసుకొని, నిందితుని వద్ద నుండి బ్లాస్టింగ్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.


# ఎం.వి.యాక్ట్ రోడ్డు భద్రతా బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలి


## - సి.ఐ.టి.యు.ఆటోయూనియన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు బి.వి. రమణయ్య



**ఓజిలి ( ప్రశ్న న్యూస్)** తిరుపతి జిల్లా ఓజిలి మండలం (బస్టాండ్) సమీపంలో ఆదివారం రోజు సి.ఐ.టి.యు ఆటో స్టాండ్ అధ్యక్షులు ఎస్కే. మహబూబ్ బాషా ఆధ్వర్యంలో నూతనంగా ఆటో స్టాండ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.వి.రమణయ్య తంజావూరు మురళి, హాజరవడం జరిగింది. అనంతరం వారి చేతుల మీదుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆటో స్టాండ్ లో సి.ఐ.టి.యు జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు బి.వి.రమణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న ఎం.వి.యాక్ట్ రోడ్డు భద్రతా బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని జీ.వో. నెంబర్ 21, 31, 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డ్రైవర్లను జైలు పాలు చేసే ప్రమాదకరమైన “హిట్ అండ్ రన్” సెక్షన్ 106 (1)(2) లను వెంటనే రద్దు చేయాలని, అలా చేయని పక్షంలో వేలాదిమంది డ్రైవర్లు కుటుంబాలు వీధిని పాలు పడే అవకాశం ఉందని, డీజల్ పెట్రోలు ధరలు జి.యస్.స్టి పరిధిలోకి తీసుకురావాలని, ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి తంజావూరు మురళి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో లీ టర్ డీజల్ ధర 98 రూపాయలు ఉంటే పక్కనే ఉన్న కర్ణాటకలో 88 రూపాయలు మాత్రమేనని అంటే పది రూపాయలు మన ప్రభుత్వం అధికంగా వసూలు చేస్తూ ఉన్నదని, రాష్ట్ర ప్రభుత్వం వాహన మిత్ర ఆటో డ్రైవర్లకు అందరికీ ఇస్తున్నట్లు ప్రచారం చేస్తూ ఉందని వందలో 30 మందికి మాత్రమే వాహన మిత్ర అందడం జరుగుతూ ఉందని, లైసెన్సు కలిగిన ప్రతి డ్రైవర్ కు వాహన మిత్ర అందజేయాలని, అలాగే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాండ్ అధ్యక్షులు ఎస్కే మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు ఓజిలి భాస్కర్, కార్యదర్శి నూర్ భాషా కాలేషా, సహాయ కార్యదర్శి ఎస్కే.జంషీద్ అహ్మద్, ట్రెజరర్ సాయి ప్రసాద్, జిల్లా కమిటి సభ్యులు బి.రమేష్,మార్కెట్ స్టాండ్ నాయకులు బి.పెంచలయ్య, కోటయ్య, ఓజిలి స్టాండ్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, గౌతమ్, సీనయ్య, నజీర్, కస్తూరయ్య, శ్రీనివాసులు, రామచంద్రయ్య, బాల గుర్రప్ప, ఇస్మాయిల్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నీడలో ఓజిలి మండలం

- ఓజిలి, కురుగొండ లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న ప్రత్యేక బలగాలు
- కేంద్ర బలగాలతో కవాతు
- ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా
- కేంద్ర బలగాలతో చక్కటి పరిస్థితులు కల్పిస్తాం
- ఓజిలి ఎస్ఐ రవిబాబు
- మండలం లోని సరిహద్దు రహదారులపై క్షుణ్ణంగా తనిఖీ



**ఓజిలి ( ప్రశ్న న్యూస్)** త్వరలో సారవత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలో ఆదివారం మండలం లోని ఓజిలి కురుగొండ గ్రామాలల్లో కేంద్ర పోలీస్ బలగాలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుశాఖ బందోబస్తు పటిష్టం చేసింది.ఓజిలి ఎస్ఐ రవిబాబు పర్యవేక్షణలో పలు ప్రాంతాల్లో పోలీస్ అధికారులతో కలిసి కేంద్రబలగాలు కవాతు చేపట్టాయి.మండల కేంద్రంతో పాటు ప్రధాన రోడ్లపై , ప్రధాన కూడలిపై గ్రామాల్లో ఇతర సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తనిఖీ చేస్తూ పటిష్ట బందోబస్తుపై కసరత్తు ముమ్మరం చేశారుగ్రామాలతో పాటు సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలతో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు గ్రామాల్లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నారు. ఎన్నికల్లో మద్యం, నగదు పంపిణీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు సమాచారం అందించాలని అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఓజిలి ఎస్ఐ రవిబాబు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓజిలి మండలం లోని ఓజిలి కురుగొండ పలు ప్రాంతాల్లో కేంద్ర బలగాలు , పోలీసులు అధికారులతో కలిసి ఆదివారం సా యంత్రం కవాతు నిర్వహించమని తెలిపారు. మండలం లోని సమస్యాత్మక గ్రామాలు, కేంద్ర బలగాలు కవాతు నిర్వహించి ప్రజలకు భరోసా కల్పిస్తారని ఆయన అన్నారు.ఎన్నికల్లో ప్రజలు నిర్భ యంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితిలను కేంద్ర బలగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రవిబాబు అన్నారు.కవాతులో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి కార్యక్రమం




**మంథని( ప్రశ్నన్యూస్ )** మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త అసమానతల పై సమరం సాగించిన సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందిఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మంథని పట్టణంలో వేదాలకు ఉన్నత విద్యావంతులకు నిలయమైన మంథనిలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ గ్రంథాలయం లేకపోవడం విచారకరమని మంథని పట్టణంలో మారుమూల ఏరియాలో ఉన్న ప్రభుత్వ గ్రంథాలయాన్ని విద్యార్థులకు నిరుద్యోగులకుఅందరికీ అందుబాటులో ఉండే విధంగా మున్సిపాలిటీ షట్టర్లలో ఏదో ఒకచోట గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి నిరుద్యోగులకు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారిని ఈ సందర్భంగా కోరారు కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బూడిద గణేష్ బెజ్జంకి దిగంబర్ బూడిద తిరుపతి కొయ్యల మొండ్శిబు రవి అడుచర్ల సమ్మయ్య కాసిపేట పోషం తోటపల్లి శంకర్ అడ్డూరి సమ్మయ్య తోటపల్లి వెంకటస్వామి తోటపల్లి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 127వా వర్ధంతి



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** హత్నూర మండలం ముచ్చర్ల గ్రామంలోని గ్రామ పంచాయతీలో నేడు సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా హత్నూర మండల్ తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో నర్సాపూర్ అధ్యక్షులు మీనంపల్లి శ్రీశైలం మాట్లాడుతూ భారతీయ సంఘసంస్కర్త. ఉపాధ్యాయు రలు. గొప్పరచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్య. కులం మత భేదాలు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా ఈ దేశానికి ఆమె ఎనలేని సేవ చేశారని దేశంలో నేడు మహిళలు ఈ స్థాయిలో ఉన్నారంటే వారి త్యాగం వల్ల అని గుర్తు చేశారు సావిత్రిబాయి పూలే అభ్యున్నతకి కృషిచేసిన. అలాగే సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని వారి అడుగుజాడల్లో ఉండేందుకు వారి భావాలను పాటించాలి అని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాల్క నాగేష్. అనిల్. సంఘం నాయకులు విజయ్ కుమార్. అరుణ్. నర్సింలు. కిషోర్. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్ నగర్ ఆంజనేయ స్వామీ ఆలయం వద్ద ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీజేపీ కంటేస్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్.ఈ కార్యక్రమంలో సిద్ధిక్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు,రేఖా,సుధాకర్,సరోజ, సంతోష్,లడ్డు,రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబు నిర్వహించిన మెగా జాబు మేళకు విశేష స్పందన





**మంథని (ప్రశ్న న్యూస్ )** మంథని మున్సిపాలిటీ పరిధిలోని నృసింహ శివకిరణ్ గార్డెన్ లో తెలంగాణ యువజన సర్వీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగుల కోసం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం కమిషనర్ శ్రీనివాసులు పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 65 కంపెనీలు, 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలతో ఈ జాబ్ మేళా నిర్వహించారు. వందలాదిమంది నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళా లలో పాల్గొన్నారు. అర్హత సాధించిన యువతీ యువకులకు నియామాక పత్రాలను సిపి చేతుల మీదుగా అందించారు.అనంతరం ఆయన సీపి మాట్లాడుతూ..మంచి ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఆనందాన్ని ఇస్తున్నదని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు మంత్రి శ్రీధర్ బాబు కు అభినందనలు తెలిపారు. మన దేశ ప్రధాని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నేటి ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని తెలిపారు. ప్రపంచంలోనే మన దేశం యువత ఎక్కువగా ఉన్న దేశమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ మీద నమ్మకం పెట్టుకోవాలని ఏ పని లేకుండా ఖాళీగా ఉండవద్దని సూచించారు. చిన్నదైనా, పెద్దదైనా వచ్చిన ఉద్యోగంలో నామోషీ లేకుండా చేరాలని పేర్కొన్నారు. అందరికీ ఒకే రకమైన సౌకర్యాలు ఉండవని అయినను తమ లక్ష్యంపై గురి పెట్టాలని యువతకు సూచించారు. నేడు మన చేతిలోనే ప్రపంచ ఉందని, గూగుల్లో సెర్చ్ చేస్తే అవకాశాలు కనిపిస్తాయని అన్నారు. అదేవిధంగా గూగుల్లో అవసరమైన దానినే చూడాలని సూచించారు. ఇంటర్వ్యూలలో ఫస్ట్ ఇంప్రెషన్ ఈజ్ బెస్ట్ ఇంప్రెషన్ అని, దానికోసం కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని ఆయన యువతకు సూచించారు. అనంతరం మంథని పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అధికారులకు, సిబ్బందికి పలు సూచనలను చేశారు.

# నాకెంత.. నీకెంత

## వాటాలు పంచుకుంటూ కోటలు నిర్మిస్తున్నారు

- మల్కాజ్ గిరి సర్కిల్ లో ఆగని అక్రమ నిర్మాణాలు - చోద్యం చూస్తున్న ఉన్నత అధికారులు, జిహెచ్ఎంసి కమిషనర్
- సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ అవినీతి అక్రమాలను అడ్డుకునేది ఎవరు.?
- అధికారుల అవినీతిపై చర్యలు తీసుకోకుంటే త్రిమింగలాలుగా మారరా.?
- మల్కాజ్ గిరి సర్కిల్ పరిధిలో అవినీతి అధికారులదే రాజ్యమా.?
- పత్రికలలో కథనాలు వచ్చిన స్పందించలేని దుస్థితిలో జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్


ప్రజాప్రశ్న

అక్రమ సంపాదనకు మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులు టాప్

**మల్కాజ్ గిరి (ప్రశ్న న్యూస్)** కొంతమంది అధికారుల నిర్లక్ష్య పూరిత వైఖరి ధోరణితో చట్టాలు అక్రమ నిర్మాణదారులకు చుట్టాలుగా మారాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాలపై డేగ కన్ను వేస్తూ గతంలో కట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ ముందుకు పోతుంటే మల్కాజ్ గిరి సర్కిల్ పరిధిలో మాత్రం టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయి. ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి అధికారులే గండి కొడుతున్న ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరించడం చూస్తుంటే అసలు ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందా అన్న ప్రశ్న తలెత్తుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జోనల్ కమిషనర్ జిహెచ్ఎంసి కమిషనర్లు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉన్నారంటే పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. నీకెంత, నాకెంత అనే రీతిగా మాట్లాడుకునే అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నా చూస్తూ చూడనట్లు టౌన్ ప్లానింగ్ ఏసీపీ వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాల వలన ప్రభుత్వానికి రావలసిన సొమ్ముకు గండికొడుతూ అధికారులు అక్రమార్కులను ప్రోత్సహిస్తున్నారు. నాలాలపై వందల సంఖ్యలో అక్రమ కట్టడాలు ప్రతినిత్యం వెలుస్తున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే నాళాలను పూడిక తీయడం కుదరక మురుగునీరు రోడ్డుపైకి చేరి ఈ ప్రాంతం మొత్తం మురుగునీటితో జలమయం అవుతుంది. అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు తమ బాధ్యతను మరవడంతో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుతున్నాయి. మల్కాజ్ గిరి సర్కిల్ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్న అధికారులపై కఠినంగా వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు. ఇటీవల కొంతమంది కాంగ్రెస్ నేతలు కక్షగట్టిన ఒకటి రెండు భవనాలను కూల్చివేయించి మిగతా వాటిని వదిలివేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణాలు అయినప్పుడు అన్నిటి పైన చర్యలు తీసుకోవలసిన అధికారులు లంచాలు తీసుకొని మౌనంగా ఉంటున్నారని గత ప్రభుత్వంలో జరిగిన అక్రమ నిర్మాణాలు ఇప్పటికీ అధికారుల అవినీతి అక్రమాలను వేలెత్తి చూపిస్తున్నాయి. ప్రస్తుతం సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ అవినీతి లీలలు అన్ని ఇన్ని కావు ఏకంగా 10 త్రిమింగలాల అవినీతి ఈ ఒక్క అధికారి చేస్తున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి డీసీపీ శ్రీనివాస్ యాదవ్, డిసి రాజు జోనల్ కమీషనర్ రవి కిరణ్ సహకరించడం వెనక ఆర్థిక లావాదేవీల కారణమా.? అన్న సందేహాలు రాక మానవు ఏది ఏమైనా ఉన్నత అధికారుల కన్ను సైగల్లోనే మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్నది ప్రజల బహిరంగ ఆరోపణలు. ఇప్పటికైన మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


ప్రజాప్రశ్న

అక్రమ నిర్మాణం.. దీని పరిస్థితి ఏమిటి.?




ప్రజాప్రశ్న

బఫర్ జోన్‌లో బహుళ అంతస్తుల నిర్మాణాలు

మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి లీలలు


ప్రజాప్రశ్న

అనుమతుల జారీలో పూర్తిగా గోల్ మాల్



## సాగర్‌లో నీళ్లున్నా కాంగ్రెస్‌కు రైతులకు నీళ్లివ్వ చేతకావడం లేదు : జగదీశ్‌రెడ్డి



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అవుతుందని.. ఈ సమయం తక్కువేం కాదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. మార్పు తెస్తామని ప్రజలకు చెబితే.. అవకాశం ఇచ్చారని.. ఈ మార్పు తిరోగమనంలా ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో పొందిన అనేక అవకాశాలు ఇవాళ తెలంగాణ ప్రజలు కోల్పోతున్నారన్నారు. పల్లెల్లో, పట్టణాల్లో నీళ్ల లేక ట్యాంకర్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. కేసీఆర్‌పై నమ్మకంతో అత్యధికంగా యాసంగి పంట వేశారని.. కాంగ్రెస్ పార్టీ రావడంతోనే కరువు వచ్చిందన్నారు. నాగార్జున సాగర్‌లో 510 అడుగుల నీరున్నా రైతులకు బీఆర్ఎస్ హయాంలో నీరు ఇచ్చామన్నారు. ప్రస్తుతం సాగర్‌లో నీళ్లున్నా ప్రభుత్వానికి రైతులకు నీళ్లివ్వ చేతకావడం లేదని మండిపడ్డారు. కర్ణాటకలో నీళ్లున్నా.. ప్రభుత్వం కాంగ్రెస్సే ఉన్నా అడగడం చేతకావడం లేదన్నారు. మానవ బాంబులు అయితం.. పేగులు మెడలో వేసుకుంటాం అంటూ ఏం భాష రేవంత్‌రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. ఇవాళ రైతులు పేగులు నీ మెడలో వేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఇవాళ వ్యవసాయరంగంపై సమీక్ష లేదని.. పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇవాళ కాళేశ్వరంలో 400 క్యూసెక్కుల నీరు వృథాగా పోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కరువు కనపడడం లేదని.. బీఆర్ఎస్ శంకుస్థాపనలు చేసిన పనులు మొదలుపెట్టుకుంటూ.. 90 రోజుల్లో అది చేశాం.. ఇది చేశామనీ గొప్పలు చెప్తున్నారని విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ కొట్టుకొని పోవాలని చూస్తున్నారని.. బీఆర్ఎస్ శ్రేణులు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే నీటి పారుదలపై సమీక్ష చేయాలని.. రైతాంగానికి ఏం భరోసా ఇస్తరో చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన మాని.. కరువు పర్యటన చేయాలన్నారు. గుత్తా అమిత్‌రెడ్డిని ఎవరూ అడ్డుకోవడం లేదని.. ఆయనే ప్రకటన చేసుకున్నాడన్నారు. ఆయనే అడ్డుకుంటున్నారని చెప్తున్నారని.. రెండు రోజుల్లో నల్లగొండ , భువనగిరి అభ్యర్థుల ప్రకటన ఉంటుందని తెలిపారు.

## వ్యాపారవేత్తను బంధించిన నకిలీ డీఆర్ఐలు.. అసహజ శృంగారం, లక్షలు దోపిడీ




న్యూఢిల్లీ: నకిలీ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) ఇన్‌స్పెక్టర్లుగా అవతారమెత్తిన కొందరు వ్యక్తులు ఒక వ్యాపారవేత్తను బెదిరించి బంధించారు. అసహజ శృంగారానికి పాల్పడటంతోపాటు అతడి నుంచి లక్షలు దోచుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఒక వ్యక్తి కొరియర్ బిజినెస్ చేస్తున్నాడు. ఫిబ్రవరిలో గుర్తు తెలియని వ్యక్తి నుంచి అతడికి ఫోన్ వచ్చింది. డీఆర్ఐలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న తుషార్ సక్సేనాగా పరిచయం చేసుకున్నాడు. వ్యాపార భాగస్వామిగా ఉండి విడిపోయిన ప్రశాంత్‌తో సెటిల్ చేసుకోవాలని, రూ.50,000 చెల్లించాలని డిమాండ్ చేశాడు. కాగా, ఫిబ్రవరి 18న ఆ వ్యాపారికి తుషార్ మరోసారి ఫోన్ చేశాడు. ప్రశాంత్‌తో కలిసి ఢిల్లీ రైల్వే స్టేషన్ దగ్గర తనను కలవాలని చెప్పాడు. అలాగే రూ.20,000 డిమాండ్ చేశాడు. రైల్వే స్టేషన్ వద్ద తుషార్‌తోపాటు బాబూరావు, అభిజీత్ ఉన్నారు. వారిద్దరూ కూడా డీఆర్ఐ అధికారులమని పేర్కొంటూ నకిలీ గుర్తింపు పత్రాలు చూపించారు. మరోవైపు ఆ వ్యాపారి నుంచి డబ్బు తీసుకున్న తర్వాత కారులో కూర్చోవాలని అతడ్ని బలవంతం చేశారు. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్‌కు తీసుకెళ్లారు. పహడ్‌గంజ్‌లోని హోటల్‌లో ఆ వ్యాపారిని బంధించారు. కొట్టడంతోపాటు అతడితో అసహ శృంగారంలో పాల్గొన్నారు. దీనిని రికార్డ్ చేసి బెదిరించి రూ.2.3 లక్షలు వసూలు చేశారు. ఫిబ్రవరి 24న న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ వద్ద అతడ్ని వదిలేశారు. కాగా, బాధిత వ్యక్తి జరిగిన విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో నిందితులైన తుషార్, అభిజీత్, ప్రశాంత్, బాబూరావును అరెస్ట్ చేశారు. వారిని ప్రశ్నించగా డీఆర్ఐ గురించి ఎవరికీ పెద్దగా తెలియదని, అందుకే ఆ సంస్థ పేరుతో నేరానికి పాల్పడినట్లు వెల్లడించారు.

## మోదీ గ్యారంటీలకు వారంటీ జీరో: అభిషేక్ బెనర్జీ



ప్రధాని నరేంద్రమోదీ తన గ్యారంటీల గురించి గొప్పగా చెప్పుకుంటుండటంపై తృణమూల్ కాంగ్రెస్ కీలక నేత, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని మోదీ గ్యారెంటీలకు జీరో వారంటీ ఉన్నదని ఆయన వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం ప్రారంభ వేడుకగా టీఎంసీ ఇవాళ కోల్‌కతాలో 'జన గర్జన్ సభ' నిర్వహించింది. ఆ సభలో ప్రసంగిస్తూ అభిషేక్ బెనర్జీ ప్రధానిపై విమర్శలు గుప్పించారు.బీజేపీ నాయకులు బయటి వ్యక్తులని, బెంగాల్ వ్యతిరేకులని అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాష్ట్రాన్ని సందర్శిస్తారని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే వారికి రాష్ట్రం గుర్తొస్తుందని అన్నారు. వారందరికీ రాష్ట్ర ప్రజలు తగిన సమాధానం చెబుతారని ఆయన హెచ్చరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న టీఎంసీ మాత్రమే హామీలను నిలబెట్టుకుంటుందని పేర్కొన్నారు. బీజేపీ ఇప్పటికే రాష్ట్రానికి రావాల్సిన నిధులను నిలిపేసిందని ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ (%uవీజ%) తన లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ఈ రోజు (ఆదివారం) గ్రాండ్ ర్యాలీతో ప్రారంభించింది. పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్‌లో మొత్తం 42 పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. అందులో భారత మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్ పేరు కూడా ఉంది. కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ ఛౌదరిపై ఆయన పోటీ పడనున్నారు.

# చేపల వేటకు వెళ్లిన మత్యకారులను నిర్బంధించిన గ్రామస్తులు





**పాలేరు/తిరుమలాయపాలెం( ప్రశ్న న్యూస్)** జీవన ఉపాధి కోసం చేపలు వేటకు వెళ్లిన మత్స్యకారులను తాళ్లతో చెట్లకు కట్టేసి గృహనిర్బంధం చేసిన సంఘటన చోటుచేసుకుంది బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామపంచాయతీ గోపాలపురం గ్రామంలో నల్లకుంట చెరువు లక్షా పదివేలకు మహబూబ్ మియా అనే వ్యాపారి గ్రామస్తుల నుండి చేపలు విక్రయించేందుకు చెరువుని ఒక సంవత్సరం లీజ్ కు తీసుకోగా ఇట్టి గ్రామంలో ఖమ్మం రూరల్ మండలం ఎదలాపురం గ్రామానికి జింకల వీరబాబు, చప్పరి నాగరాజు, చిలక ఉపేందర్, రొయ్యల ఉప్పలయ్య, నలుగురు మత్స్యకారులు చేపలు పడుతుండగా అదే గ్రామానికి చెందిన పేరం సత్యనారాయణ, వున్నాం హరీష్, వున్నాం నాగేశ్వరరావు, యరగాని లాలయ్య, పోట్ల వెంకట నారాయణ, ఉన్నాం దసయ్య, ఉన్నాం వీరభద్రం ఉన్నాం శేఖర్ మత్స్యకారులను నిర్బంధించి వారి వద్ద నుండి వలలు ద్విచక్ర వాహనాలు లాక్కొని వారిని బంధించి 50 వేల రూపాయలు జరిమానా కట్టాలంటూ బెదిరించారు బాధితులు కాళ్లు పట్టుకున్న వదల్లేదని బోరున విలపించారు. స్థానిక ఎర్రగడ్డ మాజీ సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు చెప్పిన వినకుండా అతనిపై కూడా దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఇట్టి క్రమంలో బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు.

# స్వామియే శరణం అయ్యప్ప



కార్తీక మాసం ప్రారంభంతోనే లక్షలాదిమంది భక్తులు హరిహర సుతుడు అయ్యప్పస్వామి దీక్షలను ప్రారంభిస్తారు. కఠిన నియమాలతో, నిష్ఠలతో 41 రోజుల పాటు మండలదీక్ష చేయడంతో మాలధారులు పునీతులవుతారు. ఆధ్యాత్మిక జీవనశైలి అలవడుతుంది. తెల్లవారుఝామున లేచి బ్రహ్మముహూర్తంలో చన్నీటి స్నానం చేయడం.. కటిక నేలపై నిద్రపోవడం..నల్లని బట్టలు ధరించి చందన ధారణతో ప్రతి ఒక్కరిని స్వామీ అని పిలవడం... ప్రతి ఒక్క మాలధారుడి జీవనశైలిని మార్చివేస్తుంది.

**నియమాల తోరణం..** కేరళలోని పత్తనం తిట్ట జిల్లాలో పశ్చిమ కనుమల్లో శబరిమల క్షేత్రం నెలకొనివుంది. స్వామిని ఏడాదిలో కొన్ని రోజులు మాత్రమే దర్శించుకోవాల్సివుంటుంది. ముఖ్యంగా మలయాళ వృశ్చికమాసం (నవంబరు-డిసెంబరు)లో మండల చిరప్పు ప్రారంభమవుతుంది. ఇందు కోసం కార్తికం



ముందునుంచి దీక్ష తీసుకుంటారు. ఆ రోజు నుంచి భక్తుల జీవనశైలి మారిపోతుంది. నల్లని బట్టలు ధరించి, బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ ఏకభుక్తం ఉంటూ. వారు సాగించే దీక్షలోని నియమాలు సామాన్యులకు కఠినమే. అలాగే దీక్షా సమయంలో అందరూ 'స్వామి'గా భావించి వ్యవహరించడం అపురూప అనుభూతిని ఇస్తుంది. మండలకాలం అంటే 41 రోజుల పాటు స్వామిదీక్షను పూర్తిచేసుకొని ఇరుముడిని కట్టుకొని శబరిమలకు వెళ్లాలి. నేతితో నిండిన కొబ్బరికాయలు, పూజాద్రవ్యాలు, బియ్యం, వస్త్రాలు... తదితరాలతో నిండిన ఈ మూటను గురుస్వామి భక్తుల శిరసున ఉంచుతారు.



**ఎరుమేలితో ఆరంభం..** ఇరుముడి తలదాల్చిన భక్తబృందం ఎరుమేలి నుంచి అసలు యాత్రను ప్రారంభిస్తుంది. ఈ దీక్షకు మతంతో సంబంధం లేదన్న వాస్తవాన్నీ, అసలైన లౌకిక భావన భారతీయుల సొంతమనీ వెల్లడి చేసే వేదిక ఎరుమేలే! హైందవ ధర్మానుసారం దీక్షచేసిన భక్తులు తొలుత ఇక్కడి వావర్ మసీదును దర్శించుకొని అక్కడి ప్రసాదాన్ని స్వీకరిస్తారు. ఈ సందర్భంలోనే రంగులు జల్లుకొని వాద్యబృందాలు తోడు రాగా 'పేటతుల్లాల్'ను నిర్వహిస్తారు. పిదప ఎరుమేలిలోని ధర్మశాస్తకు పూజలు చేస్తారు. ఇక్కడి నుంచి శబరిగిరికి చేరే పెద్దపాదం, చిన్నపాదం అనే మార్గాలు ఉన్నాయి. చిన్నపాదం అంటే ఎరుమేలి నుంచి పంపాతీరం వరకూ వాహనాల్లో ప్రయాణించి అక్కడ స్నానం చేసి నీలిమలను అధిరోహిస్తారు. ఇక పెద్దపాదం అంటే ఎరుమేలి నుంచే నడుస్తూ దాదాపు 80 కిలోమీటర్లు నడిచి కొండకు చేరడం! ఈ వనయాత్ర చేసే భక్తులు మొదట 'పెరుర్‌తోడు'కు వెళ్లి స్నానాదికాలు ముగించి అక్కడి దేవుణ్ని పూజిస్తారు. తరవాత కాలైకట్టి అనే ప్రాంతానికి వెళ్తారు. పిదప అళుదా నదీ తీరానికి వెళ్లి పవిత్ర స్నానమాచరిస్తారు. ఈ నదీ ప్రవాహానికి కారణమైన గాథను గురుస్వాములు తప్పనిసరిగా చెబుతారు. అయ్యప్ప చంపిన మహిషి కార్చిన కన్నీరే నదిగా మారిందని అంటారు. ఇక్కడ చిన్నరాయిని తీసుకొని అళుదామేడు దాటి ఇంజిపరైకోట్కె చేరుకొంటారు. కళిదం కుంద్రు అనే ప్రదేశంలో ఈ రాయిని వేస్తారు. కరిమల యాత్రకు శ్రీకారం చుడుతారు. పెరియనపట్టం, చెరియనపట్టం మీదుగా పంపకు (దీనినే పంబ అని వ్యవహరిస్తారు) చేరతారు.. ఈ వనయాత్రలోనే కొందరు భక్తులు శక్తిపూజ చేసి అన్నదానం చేస్తుంటారు.

**కనులార దర్శించేవేళ..** పంపానదిలో స్నానం చేసి అక్కడి గణపతికి ఇరుముడిని చూపిస్తారు. తరవాత దాదాపు అయిదు కిలోమీటర్ల ఎత్తున్న నీలిమలను ఎక్కాలి. అనంతరం శరంగుత్తికి వెళ్లాలి. ఈ ప్రదేశంలోనే తొలిసారి మాలను ధరించిన కన్నెస్వాములు- ఎరుమేలి నుంచి తీసుకువచ్చిన శరాలను గుచ్చాలి. తరువాత సన్నిధానంలోకి అడుగుపెడుతారు. అప్పటి వరకు కొండలు, కోనలు దాటుకొంటూ వచ్చిన భక్తులు స్వామివారి ఆలయం చూడగానే ఆధ్యాత్మిక అనుభూతికి గురవుతారు. ఇరుముడిని దాల్చిన స్వాములు పవిత్రమైన పదునెట్టాంబడి (పద్దెనిమిది మెట్లు) మీదుగా దేవాలయాన్ని చేరేందుకు సిద్ధమవుతారు. ఆలయానికి ద్వారపాలకులైన కదుత్తస్వామి, కరుప్పస్వామిలకు టెంకాయలు కొడుతారు. ఆ మెట్లను ఎక్కి స్వామి సన్నిధికి ప్రదక్షిణ చేసి ఇరుముడిని అయ్యప్పకు చూపించి ఆలయం నుంచి కిందికి దిగడంతో యాత్రలోని ప్రధానభాగం పూర్తవుతుంది.

**నేతి అభిషేకం :** చిన్నపాదం, పెద్దపాదం ఏదైనా యాత్ర ఆద్యంతం స్వామి



నామసర్మణతో శరణుఘోషతో సాగుతుంది. వేలాదిమంది భక్తులతో కోలాహలంగా వుండే ఈ ప్రాంతం అనునిత్యం స్వామియే శరణం అయ్యప్ప, స్వామియే అయ్యప్పో.. లాంటి ఆధ్యాత్మిక నినాదాలతో అక్కడి కొండలు ప్రతిధ్వనిస్తాయి. మండల చిరప్పు, మకర విలక్కు సమయాల్లో ప్రతిరోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ నేతితో అభిషేకాలు జరుగుతుంటాయి. భక్తులు చేయించే ఈ అభిషేకాన్ని ఇలా విశ్లేషిస్తారు. 'ఆత్మజ్ఞానాన్ని తెలుసుకోవడం ఇందులో ఇమిడివుంది. అలాగే నెయ్యిని తీసుకొచ్చిన కొబ్బరి చిప్పల్ని




హెూమాగ్నిలో వెయ్యాలి. భక్తుడి కర్మఫలాన్ని ఆ ప్రజ్వలనం ధ్వంసం చేస్తుంది'. తరువాత భక్తులు మాలికాపురత్తమ్మ ఆలయాన్ని , నాగరాజ, నాగాయక్షి ఆలయాలను దర్శించుకొంటారు. మాలికాపురత్తమ్మ ఆలయంలో కొబ్బరికాయను ఆ గుడి చుట్టూ తిప్పి వదిలేస్తారు. ఇక్కడ కొబ్బరికాయను కొట్టే ఆచారం లేదు.! ఎరుమేలి నుంచి శబరిమల వరకూ సాగే యాత్ర మకరసంక్రాంతి రోజున తుది ఘట్టానికి చేరుతుంది. వేనవేల సంఖ్యలో భక్తులు శబరికొండ నుంచి నీలకల్ ప్రాంతం వరకు వుంటారు. తిరువాభరణాల వూరేగింపు చూసిన భక్తులు స్వామి శరణాలను వల్లిస్తారు.



**ఎలా చేరుకోవాలి :** రైలులో వెళ్లే భక్తులు చెంగనూర్ లేదా కొట్టాయం రైల్వేస్టేషన్లలో దిగి కారు లేదా బస్సుల ద్వారా పంప చేరుకోవచ్చు. దేశంలోని అనేక ప్రాంతాలనుంచి రవాణాసౌకర్యం ఉంది. కొచ్చి లేదా తిరువనంతపురం

# ఒత్తిడికి పేలొద్దు!



ఒత్తిడి చిత్తు చేస్తోంది. శిఖరాలను తుత్తినియలు చేస్తోంది. వట వృక్షాలను నేల కూలుస్తోంది. కేఫ్ కాఫీ డే వ్యవస్థాపకుడి ఆత్మహత్యే దీనికి తాజా నిదర్శనం. ఆర్థిక వ్యవహారాలు, వ్యాపార ఒడుదొడుకులే ఆయనను ఇందుకు పురికొల్పి ఉండొచ్చు గానీ మానసిక ఒత్తిడి ప్రభామూ తక్కువేమీ కాదు. విజయ శిఖరాలను అందుకొన్న చేత్తోనే విఫల వ్యాపారవేత్తగా మిగిలిపోయానని ఆవేదనను అక్షరీకరించటం దేనికి సంకేతం? జీవితంలో ఆటుపోట్లు.. జయాపజయాలు సహజమేననే ఇంగిత జ్ఞానాన్ని, మనో నిబ్బరాన్ని తుడిచేసే ఒత్తిడి ఇలాంటి తీవ్ర నిర్ణయాలకూ దారితీస్తుంది. ఒత్తిడిని అదుపులో ఉంచుకోవటం చేతకాకో, ఆ మార్గాలు తెలియకో, నలుగురితో చెప్పుకోవటానికి ఇష్టపడకో.. ఎంతో మంది తీవ్ర సమస్యల్లో చిక్కుకుపోతు న్నారు. ప్రాణాల మీదికీ తెచ్చుకుంటున్నారు. ఒత్తిడి సర్వసాధారణమైన నేటి పరుగుల యుగంలో దీంతో పేలిపోకుండా, దానిలోంచి కాస్త తలెత్తి చూడటం.. తమకు తాము 'బయటపడి' మనసులో ఉన్నది చెప్పుకోవటం ఎంతైనా అవసరం.ఒత్తిడి సహజం. దీన్ని మనమంతా ఎదుర్కొంటూనే ఉంటాం. పరీక్ష తప్పినప్పుడో, ఉద్యోగం దొరకనప్పుడో, పని భారం పెరిగినప్పుడో, సంబంధాలు దెబ్బతిన్నప్పుడో, ఆర్థికంగా కుదేలైనప్పుడో, పిల్లలు మాట విననప్పుడో.. ఇలా దైనందిన వ్యవహారాల్లో ఎప్పుడో అప్పుడు ఒత్తిడికి లోనవుతూనే ఉంటాం. నిజానికి ఎంతో కొంత ఒత్తిడి మంచిదే. స్వల్పస్థాయిలో మనకు మేలే చేస్తుంది. పనులు త్వరగా ముగించేలా, ప్రమాదాలను తప్పించుకునేలా, అప్రమత్తంగా ఉండేలా తోడ్పడుతుంది. అదే తీవ్రమై.. అనవసరంగా పలుకరిస్తుంటే.. దీర్ఘకాలం వెంటాడుతూ వస్తుంటే మానసికంగా, శారీరకంగా ఎన్నో సమస్యలకు దారితీస్తుంది. పెద్ద చిక్కేంటంటే- ఒత్తిడి గురించి, దాని పర్యవసానాల గురించి చాలామందికి తెలియకపోవటం. తెలిసినా పెద్దగా పట్టించుకోకపోవటం. 'ఆ అదేం చేస్తుందిలే' అని అనుకోవటం. ఒత్తిడి పెరిగిపోతున్నా ఎవరికీ చెప్పుకోవటానికి ఇష్టపడక, చెబితే ఏమనుకుంటారోనని దాచిపెట్టుకోవటం. ఇది అత్యంత ప్రమాదకరం. నివురు గప్పిన నిప్పులా.. లోలోపలే రాజుకుంటూ వచ్చే ఒత్తిడి ఏదో ఒకనాడు అగ్నిపర్వతంలా పేలటం ఖాయం. ఇది తలనొప్పి, నిద్రలేమి, గుండెజబ్బు, క్యాన్సర్ల వంటి సమస్యలకు దారితీయటమే కాదు.. ఆత్మహత్యలకూ ప్రేరేపించొచ్చు. అందుకే ఒత్తిడిని అదుపులో ఉంచుకోవటం సాధ్యం కావటం లేదని అనిపించినప్పుడు నిస్సంకోచంగా దాన్ని బయటకు చెప్పుకోవటం.. నిర్లక్ష్యం చేయకుండా మానసిక నిపుణుల సలహా తీసుకోవటం ఉత్తమం. చిన్న జ్వరం వచ్చినా వెంటనే డాక్టర్ దగ్గరికి పరుగెత్తే మనం మనసుకు బాధ కలిగితే మౌనంగా భరించటం ఎందుకు? వేగంగా మారిపోతున్న సామాజిక, ఉద్యోగ పరిస్థితుల నేపథ్యంలో మనకు మనమే వేసుకోవాల్సిన ప్రశ్న ఇది.

**ఏంటీ ఒత్తిడి?:** ఒక్కమాటలో చెప్పాలంటే- ప్రమాదకర పరిస్థితులకు శరీరం స్పందించే తీరు. అవి వాస్తవ పరిస్థితులే కానక్కర్లేదు. కాల్పనికమైనవైనా కావొచ్చు. సాధారణంగా మనకేదైనా ప్రమాదం ముంచుకొచ్చినప్పుడు మెదడులోని హైపోథాలమస్ స్పందించి.. నాడీ వ్యవస్థ ద్వారా అడ్రినల్ గ్రంథిని ఉత్తేజితం చేసి.. పెద్దఎత్తున అడ్రినలిన్, కార్టిజోల్ హార్మోన్లు విడుదలయ్యేలా చేస్తుంది. దీంతో గుండె వేగం, శ్వాస వేగం, రక్తపోటు బాగా పెరిగిపోతాయి. కండరాలు బిగుతుగానూ అవుతాయి. ఇవన్నీ ప్రమాదాన్ని ఎదుర్కోవటానికి.. లేదూ అక్కడ్నుంచి పారిపోవటానికి (ఫైట్ ఆర్ ఫ్లైట్) అవసరమైన తక్షణ శక్తిని అందిస్తాయి. ఇది మంచిదే. అత్యవసరం కూడా. ప్రమాదం తొలగిన తర్వాత హార్మోన్ల ఉద్ధృతి తగ్గిపోయి తిరిగి సాధారణ స్థితి నెలకొంటుంది. ఎప్పుడో అప్పుడు, స్వల్పస్థాయిలో ఎదురయ్యే ఇలాంటి ఒత్తిడి ప్రతిస్పందనలను శరీరమూ బాగానే తట్టుకుంటుంది. చిక్కంతా దీర్ఘకాల ఒత్తిడితోనే. అవసరం లేకపోయినా నిరంతరం ఒంట్లో ఒత్తిడి ప్రతిస్పందనలు చెలరేగటం తీవ్ర దుష్పరిణామాలకు దారితీస్తుంది.

**కారణమేంటి? :** మానసిక ఒత్తిడికి ఇదమిత్థమైన కారణమంటూ ఏదీ లేదు. ఉద్యోగం పోవటం, ఆర్థిక, కుటుంబ సమస్యలు.. ఏవైనా ఒత్తిడికి దారితీయొచ్చు. ప్రతికూల పరిస్థితులను ఎలా చూస్తున్నాం? ఎలా అధిగమిస్తున్నాం? అనే దాని మీదే ఒత్తిడి ప్రభావం తీవ్రత ఆధారపడి ఉంటుంది. కొందరు చిన్న విషయాలకే ఒత్తిడికి లోనవ్వొచ్చు. మరికొందరు పెద్ద కష్టం వచ్చినా నిమ్మకు నీరెత్తినట్టు ఉండొచ్చు. ఏదేమైనా వివిధ పరిస్థితులకు విపరీతంగా స్పందించే స్వభావమే ఒత్తిడికి మూలం.

**లక్షణాలు అనేకం :** జీవితంలో అన్ని పార్శ్వాల మీదా ఒత్తిడి ప్రభావం చూపుతుంది. భావోద్వేగాలు, ప్రవర్తన, ఆలోచనా సామర్థ్యం, శారీరక ఆరోగ్యం అన్నింటినీ దెబ్బతీయొచ్చు. ఒత్తిడి ఒక్కొక్కరిలో ఒక్కోలా ప్రత్యక్షం కావొచ్చు. కొందరిలో చిరాకుగా, మరికొందరిలో కోపంగా.. వేర్వేరు రూపాల్లో బయటపడొచ్చు. అందువల్ల అందరినీ ఒకే గాటన కట్టటం సాధ్యం కాదు. ఒత్తిడి మన బలహీనతలను చూసి మరీ దెబ్బకొడుతుంది. ఉదాహరణకు.. తరచుగా తలనొప్పి, దురదల బారినపడేవారిలో అవి మరింత రెచ్చిపోయేలా చేయొచ్చు. ఓపిక, సహనం తక్కువగా ఉన్నవారిలో అసహనాన్ని, కోపాన్ని త్వరగా ప్రేరేపించొచ్చు. ఇలాంటి ప్రతికూల మార్పులను, లక్షణాలను ముందుగానే గుర్తించగలిగితే త్వరగా మేలుకోవచ్చు.

**విషయ గ్రహణ పరంగా....** నిర్ణయాలు సరిగా తీసుకోలేకపోవటం
ఏకాగ్రత కొరవడటం ఆలోచన, వివేచన మందగించటం ఒకేసారి చాలా పనులు ముందేసుకొని దేన్నీ పూర్తి చేయకపోవటం
తమ మీద తామే సందేహపడటం

**భావోద్వేగ పరంగా....** కుంగుబాటు నిరుత్సాహం, స్తబ్ధత చిరాకు భయం
ఆందోళన నిస్పృహ అనుమానం తీవ్ర భావోద్వేగాలు

**ప్రవర్తన పరంగా....** విశ్రాంతి కోసం అతిగా మద్యం, పొగ, కాఫీ వంటివి తాగటం నలుగురితో కలవటానికి ఇష్టపడకపోవటం దేని మీదా ఆసక్తి చూపకపోవటం నవ్వటానికీ సంకోచించటం

**తగ్గించుకోవటమెలా?** సానుకూల ధోరణి: పరిస్థితులను బట్టి సానుకూల ధోరణితో వ్యవహరించటం.. మన చేతుల్లో లేనివాటిని నిజాయతీగా అంగీకరించటం అలవాటు చేసుకోవాలి. యోగా, ధ్యానం: వీటితో కార్టిజోల్ హార్మోన్, రక్తపోటు, గుండె వేగం తగ్గుతాయి. మనసును లగ్నం చేసి, శ్వాస గట్టిగా తీసుకునే ప్రాణాయామం వంటి పద్ధతులతో పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితమై ప్రశాంతత చేకూరుతుంది.లి కంటి నిండా నిద్ర: ఇది మూడ్‌ను, ఉత్సాహాన్ని, ఏకాగ్రతను మెరుగు పరుస్తూ ఒత్తిడి తగ్గటానికి తోడ్పడుతుంది.లి మంచి వ్యాపకం: సంగీతం వినటం, బొమ్మలు వేయటం వంటి వ్యాపకాలు మానసిక ప్రశాంతతకు దోహదం చేస్తాయి.లి రోజూ వ్యాయామం: ఇది ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తుంది. మంచి నిద్ర పట్టటానికి, ఆత్మ విశ్వాసం ఇనుమడించటానికీ తోడ్పడుతుంది.లి నలుగురితో సాన్నిహిత్యం: కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, ఇరుగు పొరుగుతో సన్నిహిత సంబంధాలు కలిగుండటం, మనసు విప్పి మాట్లాడుకోవటం ద్వారా ఆత్మ స్థైర్యం ఇనుమడిస్తుంది.లి కాఫీ, చాక్లెట్లు పరిమితం: కాఫీ, చాక్లెట్ల వంటి వాటిల్లోని కెఫీన్ ఆందోళన పెరిగేలా చేస్తుంది. వీటిని అతిగా తీసుకోకపోవటం మంచిది.లి ఆరోగ్యకరమైన ఆహారం: కూరగాయలు, పండ్లు, పొట్టుతీయని ధాన్యాలతో కూడిన ఆహారంతో బరువు, ఆక్సీకరణ, వాపు ప్రక్రియ తగ్గుతాయి. ఫలితంగా ఒత్తిడి ప్రతికూల ప్రభావాలూ తగ్గుతాయి.లి దురలవాట్లకు దూరం: ఒత్తిడిని తగ్గించుకోవటానికి చాలామంది మద్యం, సిగరెట్ల వంటి వాటిని ఆశ్రయిస్తుంటారు గానీ వీటితో ఊరట తాత్కాలికమే. ఇలా దురలవాట్లతో సమస్యకు మసిపూయటం తగదు.

**చుట్టుముట్టే సమస్యలు** దీర్ఘకాల ఒత్తిడి శరీరంలోని అన్ని అవయవాలనూ దెబ్బతీస్తుంది. ఎన్నెన్నో సమస్యలకు కారణమవుతుంది.

**చర్మం** మొటిమలు, సోరియాసిస్, దురద, దద్దు, అలర్జీ రావొచ్చు.

**జీర్ణాశయం** కడుపు నొప్పి, పులితేన్పులు, అజీర్ణం, ఆకలి మందగించటం లేదా అతిగా తినటం, వికారం.

**క్లోమం** ఇది ఇన్సులిన్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేయటం వల్ల క్రమంగా మధుమేహం, ఊబకాయం, రక్తనాళాలు దెబ్బతినటం వంటివి తలెత్తొచ్చు.

**రోగనిరోధక వ్యవస్థ :** రోగనిరోధక వ్యవస్థ క్షీణించటం వల్ల ఇన్‌ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది. జబ్బుల నుంచి కోలుకోవటమూ కష్టమవుతుంది. ఒంట్లో వాపు ప్రక్రియ ఉద్ధృతం కావటం మూలంగా దీర్ఘకాల సమస్యలూ ముంచుకొస్తాయి.

**మెదడు :** తలనొప్పి, పార్శ్వనొప్పి, మూడ్ మారిపోవటం, కోపం, కుంగుబాటు, చిరాకు, నిస్సత్తువ, ఏకాగ్రత లోపించటం, ఆందోళన, భయం వంటివి తలెత్తొచ్చు.

**గుండె :** రక్తపోటు, గుండెవేగం పెరుగుతాయి. దీంతో మున్ముందు గుండెపోటు, పక్షవాతం ముప్పులు పొంచి ఉంటాయి.

**కాలేయం :** కాలేయం మరింత ఎక్కువగా గ్లూకోజును ఉత్పత్తి చేస్తుంది. ఇది దీర్ఘకాలంలో మధుమేహానికి దారితీస్తుంది.

**పేగులు :** పోషకాలను గ్రహించే సామర్థ్యం, జీవక్రియల వేగం, ఎంజైమ్‌ల ఉత్పత్తి తగ్గుతాయి. పేగుల్లో పూత, విరేచనాలు, మలబద్ధకం వంటి సమస్యల ముప్పు పెరుగుతుంది.

**పునరుత్పత్తి వ్యవస్థ :** టెస్టోస్టీరాన్, ఈస్ట్రోజెన్ హార్మోన్ల ఉత్పత్తి పడిపోయి సంతాన సామర్థ్యం తగ్గొచ్చు. శృంగారాసక్తీ మందగించొచ్చు.

**కీళ్లు, కండరాలు :** నొప్పులు, బాధలు, వాపులతో పాటు భుజాలు, వెన్నుపూసలు బిగుసుకుపోవచ్చు. ఎముక సాంద్రతా తగ్గొచ్చు.

# కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి

శ్రీఆంజనేయస్వామి భక్తులపాలిట పెన్నిధి. నిత్యం రామ ధ్యానంలో వుండే ఆయనను స్మరిస్తే అన్ని రకాల భూత,ప్రేత,పిశాచ భయాలను పోగొడతాడు. ధ్యానముద్రలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి అవతరించిన క్షేత్రమే హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆలయం. వందల ఏళ్ల నుంచి భక్తులను దీవిస్తూ ధ్యానముద్రలో వున్న అంజనాసుతుని దర్శనాన్ని చేసుకుంటే అన్ని రకాలుగా మంచి ఫలితాలు లభిస్తాయి. ముఖ్యంగా సంతానం లేనివారు స్వామిని దర్శించి నిండుమనస్సుతో ప్రార్థిస్తే సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతారు.రెండో ప్రతాపరుద్రునికి దర్శనం.. క్రీ.శ. 1148లో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించే రెండో ప్రతాపరుద్రుడు వేటాడుతూ అలసి ఇక్కడ ఒక రాయిపై విశ్రమిస్తాడు. కాసేపటికి అతనికి పులి గాండ్రింపు శబ్దాలు వినిపించడంతో అప్రమత్తుడ్కె విల్లంబులు ధరించి అక్కడకు వెళుతాడు. అక్కడ ఏమి కనిపించకపోవడంతో తిరిగి రాయి వద్దకు వస్తాడు. మళ్లీ పులి గాండ్రింపు వినరావడంతో తిరిగి గాలిస్తాడు. అప్పుడు కూడా ఎలాంటి జంతువు కనిపించలేదు. అదే సమయంలో రామశబ్దం రావడంతో చేతులు జోడించి ఆ అదృశ్యమూర్తిని ప్రార్థిస్తాడు. ధ్యానం చేస్తే దర్శనమిస్తానని ఆ మూర్తి స్వరం వినిపిస్తుంది. దీంతో రాజు అక్కడ ఏకాగ్రతతో ధ్యానం చేస్తాడు. కొద్దిసేపటికి ఇక లే నాయనా అంటూ స్వరం వినిపించడంతో రాజు కళ్లు తెరిచి ఆ శబ్దం వచ్చిన చోట వెతకగా ధ్యానాంజనేయస్వామి విగ్రహం లభ్యమైంది. పరమానందభరితుడ్కెన రాజు ఆ విగ్రహానికి పూజలు చేసి కోటకు తిరిగి వెళ్లిపోతాడు. ఆ రాత్రి కలలో స్వామివారు అతనికి ప్రత్యక్షమై తనకు ఆలయం నిర్మించమని ఆదేశిస్తారు. స్వామి అనుజ్ఞ ప్రకారం ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. స్వామివారిని అనంతరం కాకతీయ రాజులందరూ ఇష్టదైవంగా పూజించడంతో క్షేత్ర మహిమ అన్ని ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు వేల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చేవారు.స్వామివారే హెచ్చరించారు.. 17వ శతాబ్దంలో గోల్కొండ సామ్రాజ్యాన్ని మొగల్ పాలకుడు ఔరంగజేబ్ స్వాధీనం చేసుకున్నాడు. అతని సైన్యంలోని కొందరు ధ్యానాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు యత్నించారు. అయితే స్వామి దివ్యశక్తితో వారు విజయం సాధించలేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబ్ స్వయంగా దాడికి దిగాడు. ఈ క్రమంలో ఆలయం వద్దకు చేరుకోగా ఆలయం నుంచి పెద్ద స్వరంతో 'మందిర్ తోడ్‌నా



హైతో పహలె తుమ్ కరో మన్‌ఘట్'(ఆలయాన్ని ధ్వంసం చేయాలనుకుంటే మనస్సును గట్టిగా చేసుకో) అని పలికింది. దీంతో ఔరంగజేబ్ తనకు కనపడమని కోరగా తాటిచెట్టు కంటే ఎత్తైన రూపం కనిపించడంతో అతను భీతిల్లి వెనుదిరిగాడు. కరో మన్‌ఘట్ అన్న పేరే కర్మన్‌ఘాట్‌గా మారింది.నిత్యపూజలు.. స్వామివారి ఆలయంలో నిత్యపూజలు జరుగుతుంటాయి. రోజూ వందలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. ఈ ఆలయ ప్రాంగణంలో పలు ఉపాలయాలను నిర్మించారు. ప్రశాంతమైన వాతావరణంలో వుండే ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించుకుంటే మనసుకు ప్రశాంతత చేకూరుతుంది. కొత్తగా కొనుగోలు చేసిన మోటార్ వాహనాలకు ఇక్కడ పూజచేయించడం సంప్రదాయం. నిత్యం అనేక వాహనాలకు శకట పూజ జరుగుతుంది.

**ఇలా చేరుకోవచ్చు :** హైదరాబాద్ నగరంలోని ఇన్నర్ రింగ్‌రోడ్డు సమీపంలో ఆలయం వుంది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్‌ల నుంచి చేరుకోవచ్చు. మీర్‌పేట్, జిల్లెల్లగూడ, నాదర్‌గుల్, ఆర్.ఎన్.రెడ్డినగర్...తదితర శివారు ప్రాంతాలకు వెళ్లే సిటీ సర్వీసులు కర్మన్‌ఘాట్ మీదుగానే వెళుతాయి.

# ఆకలి చంపుకోకండి

'ఆలస్యమవుతోంది... నాకొద్దు టిఫిన్' అంటూ కాలేజీ బస్సుకోసం పరుగెత్తింది .'ఎప్పుడూ పప్పు, బెండకాయలేనా? నేను క్యాంటీన్‌లో తింటాను... లంచ్‌బాక్స్ వద్దు' అంటూ వెళ్లిపోయింది .ఇలా సమయంలేదని... రుచులు నచ్చక... తిండి మానేస్తే సన్నగా కనిపిస్తామని... చాలామంది అమ్మాయిలు ఏదో ఒక వంకతో పొట్ట మాడ్చుకుంటారు. సమస్యలు ఎన్ని ఉన్నా... కౌమారంలో సరైన పోషకాలు అందకపోతే... భవిష్యత్తులో కొన్నిరకాల జబ్బుల బారిన పడే అవకాశాలు ఎక్కువ. వాటిని ఇప్పటినుంచే రాకుండా చేయాలంటే... ఆహారంలో ఈ మార్పులు అవసరం. అవేంటో చూసేయండి మరి.ఉదయం పూట అల్పాహారం మానేసి... మధ్యాహ్నం ఆకలికి ఎక్కువగా తినడం వల్ల క్రమంగా హార్మోన్లలో అసమతుల్యత ఎదురవుతుంది. సమయానికి తగినంత ఆహారం తీసుకోకపోతే... గ్యాస్ సమస్యలు తప్పవు. బరువూ పెరుగుతారు. శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. రక్తహీనత సమస్యా ఎదురవుతుంది. అమ్మాయిలు చిప్స్, ప్రాసెస్ చేసిన పదార్థాలు, మసాలా ఆహారాన్ని ఎక్కువగా ఇష్టపడటం మామూలే. వాటివల్ల శరీరానికి కావలసిన పోషకాలేవీ అందవు. అదనంగా కెలొరీలు చేరతాయి. బరువు పెరిగేకొద్దీ నెలసరిలో తేడా మొదలవుతుంది. పీసీఓడీ సమస్యా బాధించొచ్చు. తిండి మానేస్తే సన్నగా మారిపోతామనుకుంటారు అమ్మాయిలు. సరిగ్గా తినక సన్నగా మారినా... అనారోగ్యకరంగా, పేలవంగా కనిపిస్తారు. వాటికి హార్మోన్ల మార్పులూ తోడవుతాయి.

**మరేం తినాలి...** ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, పాలు, నట్స్, గుడ్లు... వంటి అన్ని రకాల పోషకాలు అందే సమతులాహారం ఎంచుకోవాలి. పాలు, పాల పదార్థాలు తప్పనిసరి.

**ఉదయం:** నిద్రలేచిన గంటలోపు నూనె తక్కువగా ఉండే ఇడ్లీ, ఉప్మా, ఓట్స్ వంటివాటిల్లో ఏదో ఒకటి తినాలి. రెండు ఖర్జూరాలు, ఓ పండు, గ్లాసు పాలూ తీసుకోవచ్చు. మధ్యాహ్నం: భోజనంలో రెండు కప్పుల అన్నం లేదా మూడు రోటీలు తీసుకోవచ్చు. దీనిలోకి పప్పు, చికెన్, గుడ్డు, పనీర్... ఇలా ఏదో ఒకటి ఉండేలా చూసుకోవాలి. ఓ కప్పు కూరగాయల సలాడ్ తప్పనిసరి.



**సాయంత్రం:** తేలిగ్గా జీర్ణమయ్యే చిరుతిళ్లు ఏవైనా సాయంత్రం నాలుగు-ఐదు గంటల మధ్య తినాలి. మొలకల చాట్, సూప్, శాండ్‌విచ్, డోక్లా, వెజిటబుల్ ఫ్రాంకీ... ఇలా ఏవైనా తినొచ్చు.

**రాత్రి:** భోజనంలో రెండు చపాతీలు, లేదా రెండు జొన్న రొట్టెలు, రాగిదోశవంటివి తీసుకోవచ్చు. పడుకునే ముందు కప్పు పాలు తాగితే మంచిది.

**ఈ పోషకాలు అవసరం :** ఇనుము: ఈ వయసులోనే వారికి రుతుచక్రం మొదలవుతుంది. నెలసరి వల్ల రక్తహీనత ఎదురుకాకుండా ఉండాలంటే... ఈ పోషకం తప్పనిసరిగా అందాలి. చేపలు, కాలేయం వంటివాటితో పాటు సజ్జలు, రాగులు, ఆకుకూరలు, సెనగలు, ఉలవలు, పల్లీలు, నువ్వులు, కాయగూరలు, పండ్ల నుంచి ఇనుము అధికమోతాదులో లభిస్తుంది.

**క్యాల్షియం:** ఇనుము తరువాత ఎక్కువగా అవసరమయ్యే ఖనిజం క్యాల్షియం. దీన్ని తగినంతగా తీసుకోకపోవడం వల్ల ఎముకలు బలహీనంగా మారతాయి. వయసుపెరిగేకొద్దీ కీళ్లనొప్పులు రాకుండా ఉండాలంటే... పాలు, పనీర్ వంటివి తీసుకోవాలి. అవి ఇష్టపడనివారు పెరుగు తినొచ్చు. వీటితో పాటు తాజా ఆకుకూరలు, నువ్వులు, రాగులు, రాజ్మా, వేరుసెనగ పప్పు, పప్పుధాన్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

# అభ్యర్థుల కోసం బీఆర్ఎస్ తంటాలు

నేతలు కూడా ఉన్నారు. వీరికి ఓటమి భయం పెరిగి లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఓడిపోతే తట్టుకోలేమనే వారు ఈ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఉంది. లోక్‌సభ ఎన్నికల సమరం దగ్గర పడుతున్న వేళ తమ అభ్యర్థులను ఖరారు చేయడం బీఆర్ఎస్ పార్టీకి ఓ అగ్ని పరీక్షలా మారుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత బీఆర్ఎస్ పరిస్థితి గందరగోళంగా ఉంది. దానికి తోడుగా ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో పలువురు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ సుప్రీం కేసీఆర్ సొంత జిల్లా అయిన మెదక్ నుంచి కూడా నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి కలిసి వచ్చారు. వారిలో మహేందర్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరలేదు. కానీ ఆయన భార్య జెడ్పీ ఛైర్మన్ సునీతా రెడ్డి, తీగల కృష్ణారెడ్డి, ఆయన కోడలు అనితా రెడ్డి మాత్రం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్ మాజీ మేయర్‌లు కూడా కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యారు.జహీరాబాద్ సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్, నాగర్‌కర్నూల్ సిట్టింగ్ ఎంపీ రాములు, ఆయన కుమారుడు భరత్ కూడా కాషాయ కండువా కప్పుకున్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, రామగుండం, వరంగల్ మున్సిపల్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ఇప్పటికే రేవంత్ రెడ్డిని వేరువేరుగా కలిశారు. వీరే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ కేంద్రాలు ఖాళీ అవుతున్నాయి. అందరూ కాంగ్రెస్ బాట పడుతున్నారు. దీంతో సిట్టింగ్ స్థానాల్లో కూడా కొత్త అభ్యర్థులను వెతుక్కోవాల్సి వస్తోంది.

### సీఎం రేవంత్ రెడ్డితో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మర్యాదపూర్వక భేటీలు

పార్టీకి ఇలాంటి పరిస్థితి వస్తుందని గులాబీ బాస్ కేసీఆర్ కలలో కూడా ఊహించి ఉండరు. పార్టీ టికెట్ ఇస్తామన్నా నేతలు ముందుకు రాకపోవడం, పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులు కరువవడం, తమ ఖర్చులను పార్టీ భరించాలని నేతలు డిమాండ్ చేస్తుండటంతో కేసీఆర్‌కు దిక్కుతోచని స్థితిని ఏర్పడింది. వీటికి తోడుగా రోజు గడుస్తున్న కొద్దీ పార్టీ నుంచి ఎవరు సీఎం రేవంత్ ఇంటికి క్యూ కడతారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పలువురు కీలక నేతలు కూడా రేవంత్‌ను కలిసి వచ్చారు. పలువురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇలా కలిశారంటే వారు ఖచ్చితంగా ఒత్తిడి చేస్తే కాంగ్రెస్ లో చేరిపోతారన్న అభిప్రాయం ఉంది. రేవంత్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఎమ్మెల్యేలు కూడా చేజారిపోతారు. ఇప్పటి వరకూ పదిమంది ఎమ్మెల్యేల వరకూ రేవంత్ తో సమావేశం అయ్యారు.

### పార్టీ క్యాడర్ ను కాపాడుకోగలరా.?

కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, కొద్ది రోజుల్లోనే రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ గుర్తొస్తుందని చెప్తూ పార్టీ శ్రేణులకు భరోసా ఇవ్వడానికి కేటీఆర్, కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. మూడు నెలలు కూడా పూర్తి కాకుండానే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని విమర్శిస్తున్నారు. వీరు ఎంత చెప్తున్నా కొందరు నేతలు మాత్రం కాంగ్రెస్, బీజేపీ బాట పడుతున్నారు. దీంతో రాష్ట్రంలో రెండు జాతీయ పార్టీల మధ్య బీఆర్ఎస్ నలిగిపోతోంది. కాంగ్రెస్, బీజేపీ వ్యూహాలు ప్రతివ్యూహాల మధ్య అసలేం చేయాలో అర్థం కాక బీఆర్ఎస్ అయోమయంలో పడింది.

# కాంగ్రెస్‌కు హ్యాండిచ్చిన దీదీ

రూపొందించుకుంటోన్నాయి. ఈ క్రమంలో ఇండియా కూటమికి బిగ్ షాక్ తగిలింది. ఈ అలయెన్స్‌లో కీలకంగా వ్యవహరిస్తోన్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమత బెనర్జీ చెప్పింది చేసి చూపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయనున్నట్లు మరోసారి ఆమె ప్రకటించారు.పశ్చిమ బెంగాల్‌లో మొత్తం 42 లోక్‌సభ స్థానాలు ఉండగా వాటి పంపకాలపై ఈ రెండు పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. రాష్ట్రంలో ఉన్న 42 లోక్‌సభ స్థానాల్లో రెండింటిని మాత్రమే కాంగ్రెస్‌కు ఇస్తామని తృణమూల్ స్పష్టం చేసింది. కాంగ్రెస్ మాత్రం ఎనిమిది నుంచి 14 స్థానాలను డిమాండ్ చేసింది. దీనిపై ఈ రెండు పార్టీల మధ్య ప్రతిష్ఠంభన నెలకొంది. చర్చలు విఫలం అయ్యాయి. రెండు లోక్‌సభ స్థానాలను తీసుకోవడానికి అటు కాంగ్రెస్ అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో మమత బెనర్జీ కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామని తేల్చి చెప్పారు. ఎలాంటి పొత్తులూ ఉండబోవని స్పష్టం చేశారు. కోల్‌కతలో ఎన్నికల ప్రచార సభలను ప్రారంభించారు మమత బెనర్జీ. బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో ఎవ్వరితోనూ పొత్తులు లేవని తేల్చి చెప్పారు. ఒంటరిగా పోరాడబోతోన్నామని స్పష్టం చేశారు. 42 లోక్‌సభ నియోజకవర్గాల్లో 42 మంది తృణమూల్ అభ్యర్థులను నిలబెట్టనున్నామని అన్నారు. వారిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

గోడం నగేశ్‌తో పాటు హుజూర్ నగర్, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, జలగం వెంకట్రావు బీజేపీ కండువా కప్పుకున్నారు. వీళ్లంతా ఢిల్లీలో తరుణ్ చుగ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. కాగా ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.అయితే ఇప్పటికే ఇద్దరు సిట్టింగ్ ఎంపీలు కూడా బీజేపీలో చేరారు. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ కాషాయ తీర్థం పుచ్చుకోగా నాగర్ కర్నూల్ ఎంపీ పీ రాములు కూడా బీజేపీలో చేరిపోయారు. కాగా ఇటీవల బీజేపీ ప్రకటించిన తొలిజాబితాలో నాగర్ కర్నూల్ నుంచి సిట్టింగ్ ఎంపీ పీ రాములు కుమారుడు భరత్‌కు బీజేపీ అధిష్ఠానం టికెట్ కూడా ప్రకటించిన విషయం తెలిసిందే.

# పట్టాలు తప్పిన ప్యాసింజర్ రైలు

పట్టాలు తప్పింది. విశాఖపట్నం రైల్వేస్టేషన్ నుంచి సాయంత్రం బయల్దేరిన రైలు కొత్తవలస స్టేషన్ చేరుకున్న తర్వాత ప్రమాదానికి గురైంది. కొత్తవలస రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారం నెంబర్ 5 నుంచి బయలుదేరిన ప్యాసింజర్ రైలు రెండో నంబరు లైన్‌కు మారే సమయంలో పట్టాలు తప్పినట్లు తెలుస్తోంది. మెయిన్ లైన్ నుంచి మిడిల్ లైన్‌కు మారుతున్న క్రమంలో పట్టాలు తప్పి అక్కడే ఆగిపోయింది. ఈ ప్రమాదంలో రైల్లోని రెండు బోగీలు పక్కకు ఒరిగాయి. అయితే లోకోపైలెట్ అప్రమత్తతతో ప్రమాదం తప్పినట్లు తెలిసింది. అప్పుడే స్టేషన్ నుంచి బయల్దేరిన నేపథ్యంలో రైలు నెమ్మదిగా వెళ్తోంది. దీంతో పట్టాలు తప్పినప్పటికీ ప్రమాదం జరగలేదు.ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని, ప్రయాణికులంతా క్షేమంగా ఉన్నారని రైల్వే అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఇంజిన్‌కు మరమ్మతులు కొనసాగుతున్నాయి. మరోవైపు గతేడాది కూడా విజయనగరం జిల్లాలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు రైళ్లు ఢీకొన్న ఘటనలో 14 మంది చనిపోయారు. అయితే లోకోపైలెట్, అసిస్టెంట్ లోకోపైలెట్ సెల్‌ఫోన్లో క్రికెట్ చూడటమే ప్రమాదానికి కారణమని ఇటీవలే రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తుపై వీడిన సందిగ్ధత

బీఎస్పీ ఎంపీ, కేంద్ర సమన్వయకర్త శ్రీ రాంజీ గారు బెహన్జీ దూతగా హాజరు కానున్నారు.' అని ట్వీట్ చేశారు. కాగా, దేశ వ్యాప్తంగా తాము ఒంటరిగానే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తామని బీఎస్పీ అధినేత్రి మాయావతి శనివారం ఓ ట్వీట్ చేసారు. పూర్తి బలంతో సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ క్రమంలో కూటమి, థర్డ్ ఫ్రంట్ అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ప్రత్యేకంగా యూపీలో ఒంటరిగానే పోటీ చేస్తుండటంతో ప్రత్యర్థి పార్టీలు తెగ ఆందోళన చెందుతున్నాయని ట్వీట్‌లో పేర్కొన్నారు. బహుజన వర్గాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే ఒంటరిగా వెళ్లేందుకు నిర్ణయించుకున్నామని అన్నారు. ఆమె చేసిన ఈ ట్వీట్ తెలంగాణ రాజకీయాల్లో కాసేపు అలజడి సృష్టించింది.

బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకునేందుకు బీఎస్పీ తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇది వరకే కేసీఆర్‌ను కలిశారు. ఇరువురు నేతలు పొత్తులపై చర్చించారు. త్వరలోనే సీట్ల పంపకాలపై చర్చిస్తామని కేసీఆర్ సైతం ప్రకటించారు. రేపో మాపో సీట్ల పంపకాలపై చర్చలు ఉంటాయన్న తరుణంలో మాయావతి ట్వీట్ సంచలనం సృష్టించింది. ఈనేపథ్యంలో రంగంలోకి దిగిన ఆర్ఎస్పీ పొత్తుపై క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో బీఎస్పీ-బీఆర్ఎస్ పొత్తు కొనసాగుతుందని చెప్పారు. మాయవతి చేసిన ట్వీట్ సారాంశాన్ని అర్థం చేసుకోకుండా చాలా మంది రకరకాల తప్పుడు ఊహాగానాలు చేస్తున్నారని ఆర్ఎస్పీ అన్నారు. మాయావతి గతంలోనే అనేక సార్లు తాము ఏ జాతీయ పార్టీలతో కానీ, ఎన్డీయే, ఇండియా కూటములతో కానీ పొత్తుపెట్టుకోమని చాలా స్పష్టంగా చెప్పారన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో కూడా ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. అంతే తప్ప ఏ కూటమిలో లేని పార్టీలతో కలసి పనిచేయటం గురించి ప్రస్తావించలేదని ట్వీట్ చేశారు.

## తుప్పు పట్టిన సైకిల్ తొక్కడానికే
# చంద్రబాబు పొత్తులు

చంద్రబాబు మాత్రం వేరే పార్టీలతో పొత్తులు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తాను సింహం అని, సింగిల్ గా ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు.

### ఆయుధాలను తీసి వారిపై ప్రయోగించండి

జమ్మిచెట్టు మీద దాచిన ఓటు అనే ఆయుధాన్ని బయటకు తీసి, మీ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్న వారిపై ప్రయోగించాల్సిన సమయం వచ్చిందన్నారు. చంద్రబాబు వెంట ఉన్నట్లు నటించే పొలిటికల్ స్టార్లు తన వద్ద లేరంటూ పవన్ కల్యాణ్ ను ఉద్దేశించి కామెంట్ చేశారు. ఒంటరిగానే ఎన్నికలు వెళ్తున్న తనకు ఉన్నది కేవలం ప్రజా మద్దతు అని, వారే తనకు స్టార్ క్యాంపెయినర్లు అని జగన్ పేర్కొన్నారు. జనసేనతో పాటు చంద్రబాబు జేబులో మరో రాజకీయ పార్టీ ఉందని ఏపీలో ఇటీవల ఏర్పాటైన మూడు పార్టీల పొత్తుపై సెటైర్లు వేశారు. టీడీపీ, జనసేన, బీజేపీలలో సైన్యాధిపతులు తప్పా, సైన్యమే లేదని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చిన పార్టీలు, తమ స్వార్థం కోసం రాష్ట్రాన్ని విడగొట్టిన పార్టీలు, ప్రజల చేతిలో చిత్తుగా ఓడిన పార్టీలు కూటమిగా ఏర్పడి జగన్‌ను ఓడించేందుకు వస్తున్నాయని చెప్పారు.

### - అర డజను పార్టీలతో పొత్తులు, జిత్తులతో రాజకీయాలు

'5 కోట్ల ప్రజల అండదండలతో ఎన్నికలకు మేం సిద్ధమని వైసీపీ చెబుతుంటే అక్కడ అర డజను పార్టీలతో పొత్తులు, ఎత్తులు, జిత్తులతో రాజకీయాలు చేస్తున్నారు. జాతీయ రాజకీయాలను తాను ఏలానని, స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ గా వ్యవహరించినట్లు చంద్రబాబు చెప్పుకునేవారు. కానీ ఏపీలో వైసీపీ చేసిన మంచి, ప్రజా బలం ముందు నేరుగా ఎదుర్కోలేక దత్తపుత్రుడుతో కలిసి ఢిల్లీకి వెళ్లి జాతీయ పార్టీ నేతల ముందు చంద్రబాబు మోకరిల్లారు. జగన్ మేలు చేయకపోతే చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి పొత్తుల కోసం వెంపర్లాడుతున్నారు. వైసీపీ పార్టీ, ప్రభుత్వం విరగకాసిన మామిడి చెట్టులా ఉంటే.. గత పాపాలకు ఫలితం అనుభవిస్తున్న చెట్టులా చంద్రబాబు పార్టీ ఉంది. వైసీపీ ఎమ్మెల్యేలు, అభ్యర్థులు, ప్రజా ప్రతినిధులు ప్రజల గడప తొక్కి మనం చేసిన సంక్షేమాన్ని వివరిస్తుంటే.. చంద్రబాబు పొత్తుల కోసం పార్టీ నేతల గడపలు తొక్కుతున్నారు. విలువలు, విశ్వసనీయ, సిద్ధాంత బలం, పేదలకు మంచి చేశామన్న చరిత్ర మన సొంతం' అని నాలుగో సిద్ధం సభలో ప్రతిపక్ష పార్టీల పొత్తులపై సీఎం జగన్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.'లంచాలు, వివక్ష లేని పాలనతోనే మా ఫ్యాన్‌కు కరెంట్ వస్తుంది. చంద్రబాబు సైకిల్‌కు ట్యూబుల్లేవ్, టైర్లు లేవు, అసలు చక్రాలే లేవు, చంద్రబాబు సైకిల్ తుప్పు పట్టింది. ఆ సైకిల్ తొక్కడానికి చంద్రబాబుకు వేరే పార్టీలు అవసరం. చంద్రబాబు పేరు చెబితే ఒక్క మంచిగానీ, ఒక్క పథకం కూడా లేదు. పొత్తుల్లో భాగంగా ప్యాకేజీ ఇచ్చి దత్తపుత్రుడ్ని తెచ్చుకున్నారు. ఎందుకంటే ప్యాకేజీ స్టార్ తన వాళ్లకు సీట్లు అడగడు. తక్కువ సీట్లు ఎందుకు అని అసలు ప్రశ్నించడు. తాను తానే టీ గ్లాస్ కూడా చంద్రబాబుకు ఇచ్చేస్తాడు. కూర్చోమంటే కూర్చుంటాడు, నిల్చోమంటే నిల్చునే వ్యక్తి పవన్ కళ్యాణ్. పొత్తుల్లో లేనట్లు డ్రామా చేయమంటే సైతం రక్తి కట్టిస్తారంటూ' వైసీపీ అధినేత జగన్ ఎద్దేవా చేశారు.

# కాంగ్రెస్‌లో మళ్లీ కయ్యం

తనకు ఏమి అనిపించినా నిర్మొహమాటంగా, బహిరంగంగా బయటపెట్టే సీనియర్ నేత వీ హనుమంతరావు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసారి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై వీహెచ్ కీలక ఆరోపణలు చేయటంతో పార్టీలో మళ్లీ కుంపటి మొదలైందన్న చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరుగుతుందోని వీహెచ్ సంచలన ఆరోపణ చేశారు. తాను ఖమ్మం నుంచి ఎంపీగా పోటీ చేయాలని భావిస్తుండగా రాష్ట్ర నాయకత్వం ఆయన ఎలాంటి హామీ ఇవ్వకపోవటంతో నేరుగా అధిష్ఠానంతోనే తేల్చుకుందామని వీహెచ్ ఢిల్లీకి వెళ్లారు. అక్కడ మీడియాతో మాట్లాడుతూ భట్టి విక్రమార్క తనకు ఖమ్మం లోక్‌సభ సీటు రాకుండా చేస్తున్నాడని భట్టి తనకు ద్రోహం చేస్తున్నారంటూ సంచలన స్టేట్ మెంట్ ఇచ్చారు. తనకు సీటు రాకుండా భట్టి ఎందుకు అడ్డుకుంటున్నారో తనకు తెలియడం లేదన్నారని అసహనం వ్యక్తం చేశారు. మొదట సీటు ఇస్తా అన్నారని ఇప్పుడు తనను ఏమాత్రం పట్టించుకోవడం లేదని అంసతృప్తిని వెళ్లగక్కారు. ఈనాడు భట్టి విక్రమార్క అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో ఆ స్థానంలో ఉన్నాడంటే అందుకు తానే కారణమని భట్టిని ఎమ్మెల్సీని చేసింది తానే అని వీహెచ్ వివరించారు.తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లో లేరని వీహెచ్ చెప్పుకొచ్చారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తనకు న్యాయం చేయాలని కోరారు. తాను లోకల్ కాదంటున్నారని రేణుకా చౌదరి, నాదెండ్ల భాస్కర్, రంగయ్య నాయుడు వంటి నేతలు లోకలా.? అని ప్రశ్నించారు. పార్టీ కోసం పదవులు ఆశించకుండా పనిచేసిన తనకు న్యాయం చేయాలని కోరారు. ఖమ్మం లోక్‌సభ సీటు తనకు కేటాయిస్తే కచ్చితంగా గెలుస్తానన్న దీమాను వీహెచ్ వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరుగుతోందని వీహెచ్ ఆరోపించారు. బీసీల ఓట్లు కాంగ్రెస్‌కు అవసరం లేదా అని ప్రశ్నించారు. బీసీలు కేవలం ఓట్లు వేసే మిషన్లు మాత్రమేనా అని నిలదీశారు. రాహుల్ గాంధీ న్యాయ్ యాత్ర, కుల గణన అంటున్నారని గుర్తు చేసిన వీహెచ్ ఆయన అయిన తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఖమ్మం నుంచి రాహుల్ గాంధీ పోటీ చేస్తే మాత్రం తాను రేసు నుంచి తప్పుకుంటానని వీహెచ్ చెప్పుకొచ్చారు. లేకపోతే ఖమ్మం నుంచి పోటీకి తాను మాత్రమే అర్హుడినంటూ స్పష్టం చేశారు. తాను పార్టీ కోసం పనిచేశానని చనిపోయే వరకు పార్టీలోనే ఉంటానని చనిపోయిన తరువాత పార్టీ జెండా తనపై ఉంటుందని చెప్పుకొచ్చారు. తాను పార్టీ మారే వ్యక్తిని కాదని వీహెచ్ స్పష్టం చేశారు. తాను పార్టీలో ఎందరికో సహాయం చేశానని తన వయసు అసలు అడ్డంకి కాదని వీహెచ్ చెప్పుకొచ్చారు.

# సిద్ధం సభలపై షర్మిల సంచలనం

కొనసాగించారు. గత ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన మాట మరిచారన్న షర్మిల 2.30లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామంటూ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ అని మోసం చేశారని, కావాల్సిన వాళ్లకే వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. ఉద్యోగాలపై తాము ప్రశ్నిస్తే హౌస్ అరెస్ట్‌లు చేశారని మండిపడ్డారు. టీడీపీ, బీజేపీ పొత్తుపైనా షర్మిల విమర్శలు గుప్పించారు. టీడీపీది, బీజేపీది అనైతికమైన పొత్తుగా పేర్కొన్నారు."బీజేపీ రాష్ట్రానికి ఏం చేసింది అని పొత్తులు పెట్టుకుంటున్నారు.? చంద్రబాబు ఒక ఊసరవెల్లి. అవసరానికి రంగులు మారుస్తున్నారు. బీజేపీ మీద గౌరవం అంటున్నారు ఏంటి గౌరవం.? రాష్టానికి హోదా ఇవ్వలేదు అని బీజేపీ మీద గౌరవమా ? పోలవరం ప్రాజెక్ట్‌కు నిధులు ఇవ్వనందుకు గౌరవమా.? విభజన హామీలు నేరవెర్చనందుకు గౌరవమా.? చంద్రబాబు ,పవన్ ఆలోచన చేయాలి. మోసం చేసిన బీజేపీతో పొత్తులు ఎందుకో సమాధానం చెప్పాలి." అని షర్మిల ప్రశ్నించారు.మరోవైపు పదేళ్లపాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ యువత కోసం ఏం చేసిందని షర్మిల ప్రశ్నించారు. బీజేపీ వచ్చాక దేశంలో నిరుద్యోగం పెరిగిందని విమర్శించారు. హామీ ప్రకారం 20 కోట్ల ఉద్యోగాలు రావాలనీ, కానీ దేశంలోని ప్రతీ రాష్ట్రాన్ని బీజేపీ మోసం చేసిందని షర్మిల అన్నారు. ఇక తాను ఎన్నికల్లో ఎక్కడ నుంచి పోటీ చేయాలనే దానిపై చర్చ జరిగిందన్న షర్మిల అన్ని అంశాలను పరిశీలిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

# నెక్ట్స్ సీఎం నేనే..
# ఇట్స్ మై ఛాలెంజ్

సవాల్ విసిరి తీవ్ర చర్చకు తెరలేపారు. కాగా ఇప్పుడు మరో బీజేపీ ఎమ్మెల్యే చేసిన ఛాలెంజ్ ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఛాలెంజ్ చేసి మరీ ఒక సీఎంను, ఒక సీఎం అభ్యర్థిని ఓడగొట్టిన కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఇప్పుడు మరో సంచలన సవాల్ విసిరారు. 2028లో బీజేపీ ప్రభుత్వం వస్తుందని అప్పుడు తానే ముఖ్యమంత్రిని అవుతానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అదే ప్లాన్‌లో ఉన్నానని.. కచ్చితంగా అవుతానని విడిచిపెట్టేదే లేదని ఇట్స్ మై ఛాలెంజ్ అంటూ కాటిపల్లి వెంకట రమణారెడ్డి కీలక కామెంట్లు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే ఎమ్మెల్యేగా గెలవకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ధైర్యంగా చెప్పానో ఇప్పుడు కూడా 2028లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకపోతే ముఖం కూడా చూపించనని అంతే ధైర్యంగా ఛాలెంజ్ చేస్తున్నట్టు కాటిపల్లి తెలిపారు.అయితే కామారెడ్డికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీకి ప్రభుత్వంలో కేబినెట్ హోదా ఉన్న పదవి ఇవ్వటంపై కాటిపల్లి వెంకట రమణారెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏ అర్హత ఉందని తనకు కేబినెట్ హోదా పదవి ఇచ్చారంటూ ప్రశ్నించారు. తాను కూడా సీఎం అయితే తన గర్ల్ ఫ్రెండ్‌కు కేబినెట్ హోదా ఇవ్వొచ్చా అని కీలక వ్యాఖ్యలు చేశారు. అలా చేయొచ్చంటే తాను కూడా సిద్ధం చేసుకుంటానని ఎందుకంటే 2028లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని సీఎం అయ్యేది తానేనని చెప్పుకొచ్చారు కాటిపల్లి వెంకట రమణారెడ్డి.

# ఓడితే మగాడు కాదా.?

రేవంత్ రెడ్డిలాగా రాంగ్ రూట్ లో రాలేదు.' అంటూ మండిపడ్డారు.

### ఈ నెల 17 వరకే..

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ నెల 17 వరకూ ఓపిక పడతామని కాంగ్రెస్ వంద రోజుల పాలన పూర్తయ్యాక ప్రజల్లోకి వెళ్తామని స్పష్టం చేశారు. 'మేడిగడ్డలో 85 పిల్లర్లు ఉంటే అందులో మూడు కుంగిన మాట వాస్తవమే. అంతే కానీ కాళేశ్వరం, మేడిగడ్డ కుంగిపోలేదు. 3 నెలల్లో ఆ పిల్లర్లను బాగు చేయలేరా.?. అసంబద్ధమైన హామీలు ఇచ్చి కామారెడ్డిలో కేసీఆర్ ను ఓడించారు. గొర్రె కసాయిని నమ్మినట్లు ప్రజలు కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే రుణమాఫీ చేయాలి. వంద రోజులు పూర్తయ్యాక ఆడబిడ్డలు కాంగ్రెస్ భరతం పడతారు.' అని వ్యాఖ్యానించారు.

### ఎవరినీ తప్పుపట్టలేం

ఎన్నికల్లో అందరూ కష్టపడి పని చేశారని ఎవరినీ తప్పు పట్టలేమని కేటీఆర్ అన్నారు. 'మబ్బుల వెనక్కి పోతేనే సూర్యుడి విలువ తెలుస్తుంది. మనం కూడా కొద్ది రోజుల్లో మళ్లీ వెలుగులోకి వస్తాం. కరీంనగర్ లో ఎండిన పొలాలు పరిశీలించినప్పుడు రైతులు బాధ పడుతున్నారు. ప్రత్యేక రాష్ట్రంలో తొలిసారి మళ్లీ అర్ధరాత్రి పొలం వద్దకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందుతున్నారు. సామాన్య ప్రజలు, రైతులు, మహిళల్లో మంచి ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నాం అనే బాధ ఉంది. జరిగిందేదో జరిగింది మనస్సులోంచి తీసేయండి. అందరూ గట్టిగానే కష్టపడి నిలబడ్డారు. నిజం గడపదాటేలోగా అబద్దం ఊరంతా తిరిగొస్తుందని పెద్దలు ముందే చెప్పారు. నిజాయితీ గల మోసగాడు రేవంత్ రెడ్డి.' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆడపిల్లల వివాహాలకు తులం బంగారం ఇస్తామని రేవంత్ ఎన్నికల టైంలో చెప్పారని.. 3 నెలలవుతున్నా ఇంత వరకూ ఆ ఊసే లేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఇప్పటికీ కేసీఆర్ అమలు చేసిన కల్యాణలక్ష్మి చెక్కులే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. 'వంద రోజులు పూర్తైన తర్వాత కాంగ్రెస్ పార్టీకి బొంద తవ్వేది ఆడబిడ్డలే. మహాలక్ష్మి కింద ఆడబిడ్డలకు రూ.2,500 ఇస్తామన్న హామీ ఏమైంది.?. రైతులకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తా అన్నారు. ఇప్పుడు యాసంగి పంట కోతకు వస్తుంది. సీఎం రేవంత్ కు చిత్తశుద్ధి, రైతుల మీద ప్రేమ ఉంటే ఎన్నికల కోడ్ వచ్చే లోపు బోనస్ ప్రకటించాలి.' అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ గెలిస్తే..
## బీజేపీతో జతకట్టవచ్చు: కేరళ సీఎం



తిరువనంతపురం: కేరళ సీఎం పినరయి విజయన్ కాంగ్రెస్ పార్టీని ఘాటుగా విమర్శించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే, ఆ తర్వాత బీజేపీతో జతకట్టవచ్చని అన్నారు. శనివారం తిరువనంతపురంలో ఎల్డీఎఫ్ ఎన్నికల ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేరళ మాజీ సీఎం కే కరుణాకరన్ కుమార్తె, కాంగ్రెస్ నాయకురాలు పద్మజా వేణుగోపాల్ బీజేపీలో చేరడాన్ని ఆయన ప్రస్తావించారు. 'బీజేపీ గెలిస్తే ఆ పార్టీ అలాగే ఉంటుంది. అయితే కాంగ్రెస్ గెలిస్తే రేపు బీజేపీతో పొత్తు పెట్టుకోవచ్చు' అని అన్నారు. కాగా, కాంగ్రెస్‌కు ఇతర వర్గానికి తేడా ఏముందని సీఎం విజయన్ ప్రశ్నించారు. 'కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు? 11 మంది మాజీ కాంగ్రెస్ సీఎంలు ఇప్పుడు ఎటువైపు ఉన్నారు? వారు బీజేపీ నాయకత్వంతో ఉన్నారు. అశోక్ చవాన్, అమరీందర్ సింగ్, దిగంబర్ కామత్, ఎస్ఎం కృష్ణ, విజయ్ బహుగుణ, కిరణ్ కుమార్ రెడ్డి, ఎన్డీ తివారీ, జగదాంబిక పాల్, పెమా ఖండూ, నారాయణ్ రాణే, గిర్ధర్ గామాంగ్ బీజేపీలో చేరారు. ఇంకా ఎంతమంది చేరుతారో ఎవరూ ఊహించలేరు. ఇదీ కాంగ్రెస్ పరిస్థితి' అని వ్యాఖ్యానించారు. మరోవైపు, కేరళలో వన్యప్రాణుల దాడులకు సంబంధించి సమగ్ర పరిష్కారం కోసం వన్యప్రాణుల చట్టాన్ని సవరించాల్సిన అవసరం ఉందని సీఎం విజయన్ తెలిపారు. వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ తన పార్లమెంట్ ప్రసంగంలో వన్యప్రాణుల దాడుల అంశాన్ని ఎప్పుడూ ప్రస్తావించలేదని విమర్శించారు.

## మహబూబాబాద్ జిల్లాలో ఇద్దరు చిన్నారులు మృతి..
# పరారీలో తల్లిదండ్రులు..!

మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం అంకన్నగూడెంలో విషాదం నెలకొంది. ఇద్దరు చిన్నారులు అనుమానాస్పదస్థితిలో మృతి చెందారు. వారు తాగే పాలలో విషం కలిపి ఉండొొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. బయ్యారం మండలం నామాలపాడులో అనిల్, దేవి దంపతులు నివాసం ఉంటున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు లోహిత(3), జశ్విత(1) ఉన్నారు. వారం రోజుల క్రితం అనిల్ తన భార్యాపిల్లలతో కలిసి స్వగ్రామం అంకన్నగూడెంకు వచ్చాడు. అనిల్ తండ్రి వెంకన్న స్థానికంగా కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు. అయితే ఆదివారం తెల్లవారుజామున షాపునకు వెళ్లిన వెంకన్న.. తిరిగి 10 గంటలకు ఇంటికి చేరుకున్నాడు. అప్పటికే ఇంట్లో ఇద్దరు చిన్నారులు విగతజీవులుగా పడి ఉన్నారు. కుమారుడు, కోడలు కనిపించలేదు. దీంతో పోలీసులకు సమాచారం అందించాడు. అంకన్నగూడెం చేరుకున్న పోలీసులు.. చిన్నారుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చిన్నారుల తల్లిదండ్రుల ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## 14న వైసీపీలో చేరుతా.. జగన్ గెలుపు కోసం కృషి చేస్తా : ముద్రగడ పద్మనాభం



ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆహ్వానం మేరకు వైఎస్సార్‌సీపీలో చేరేందుకు సిద్ధమైనట్లు కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం తెలిపారు. ఈ నెల 14వ తేదీన సాయంత్రం 4 గంటల తర్వాత జగన్ సమక్షంలో వైసీపీ కండువా కప్పుకుంటానని స్పష్టం చేశారు. తనతో పాటు తన కుమారుడు గిరి కూడా వైసీపీలో చేరుతాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఎక్కడ జరుగుతుంది అనే దానిపై స్పష్టత లేదన్నారు. వైసీపీలో చేరాలని ఆ పార్టీ నేతల నుంచి తనకు పిలుపు వచ్చిందని ముద్రగడ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జగన్‌కు మద్దతుగా ఉండాలని నిర్ణయించుకున్నాను. జగన్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. మళ్లీ రాబోయేది వైసీపీ ప్రభుత్వమే.. ఆ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తాను. రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో తనకు సీటు ఇవ్వాలని ఎలాంటి కండీషన్ పెట్టలేదు. ప్రజలకు సేవ చేసేందుకే వైసీపీలోకి వెళ్తున్నాను. ఆ భగవంతుడి దయతో మళ్లీ జగన్ సీఎం కావాలి. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జగన్ ఏదైనా పదవి ఇస్తే తీసుకునేందుకు సుముఖంగా ఉన్నాను తప్ప ఇప్పుడు తనకు గానీ, తన కుమారుడికి గానీ ఎలాంటి సీట్లు అడగలేదన్నారు. వైసీపీ తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటాను. జగన్ అధికారంలోకి వచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. అధికారంలోకి వచ్చాక కూడా అడగను. జగన్ తనంతట తానే ఇస్తే పదవులను స్వీకరిస్తాను అని ముద్రగడ స్పష్టం చేశారు.

# అదిగదిగో శ్రీశైలము





శ్రీశైల క్షేత్రం... శైవక్షేత్రాల్లో తలమానికమైనది. ఆది, మధ్యాంత రహిత పరబ్రహ్మకు పవిత్ర చిహ్నంగా లింగాన్ని పూజించడం సనాతన ధర్మంలోకనిపిస్తుంది. శివుణ్ణి నిగమాగమ పద్ధతుల్లో ఆరాధించే సంప్రదాయంలో లింగార్చనకు విశిష్ట స్థానం ఉంది. అనాది నుంచి రుషులూ, మునులూ శివలింగాన్ని జ్యోతి స్వరూపంగా భావిస్తారు.



**భ్రమరాంబ వెలసిన క్షేత్రం :** మనదేశంలో పన్నెండు జ్యోతిర్లింగ క్షేత్రాలు ఉన్నాయి. 'సౌరాష్ట్రే సోమనాథంచ..' అని ఆరంభమయ్యే శ్లోకంలో 'శ్రీశైలే మల్లికార్జునం' అంటూ భ్రమరాంబికా సతీ హృదయేశ్వరుడి ప్రస్తుతి కనిపిస్తుంది. దేవీ నవరాత్రుల్లో ఆదిపరాశక్తికి నవమరూపంగా భ్రమరాంబను ఆరాధించడం శాక్తేయులకు పరమ పవిత్రం. అరుణుడనే రాక్షసుడు గాయత్రిని విస్మరించిన ఫలితంగా భ్రమర రథాంకృతులతో ఆదిశక్తి అతణ్ణి సంహరించిన గాథ ప్రాచుర్యంలో ఉంది. ఆదిశక్తి కొలువుదీరిన పద్దెనిమిది శక్తి పీఠాల్లో భ్రమరాంబ వెలసిన శ్రీశైలానికి ప్రత్యేక స్థానం ఉంది.

**సకల వేదాలకూ మూలాధారం :** జ్యోతిర్లింగ, శక్తి పీఠాలు ఒకే గిరిశృంగం మీద వెలసిన పుణ్యక్షేత్రమైన శ్రీశైలం సకల లోకారాధ్యంగా భాసిల్లుతోంది. ఇది వేదాలకు ప్రాణాధారమని ధార్మికులు భావిస్తారు. చతుర్వేదాల్లోనూ యజుర్వేదానిది హృదయస్థానమనీ, అందులోని రుద్ర నమక మంత్రాలు ఆ వేదానికే హృదయం లాంటివనీ, అందులోని 'నమశ్శివాయ' పంచాక్షరి ఆ నమకానికే హృదయమనీ, దానికి అత్యుత్తమ శోభిల్లే శివనామం సకల వేదాలకూ మూలాధారమనీ వేదవిదులు ప్రవచించారు. అలాంటి శక్తిమంతమైన నామాన్ని అడుగడుగునా స్మరిస్తూ, భక్తులు చేసే శ్రీశైల యాత్ర, వేద దర్శనంతో సమానమని శాస్త్రాలు చెబుతున్నాయి.



**మల్లన్న సన్నిధికి చేరే మార్గం :** లక్షా 47 వేల 456 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో – ఎనిమిది శృంగాలతో అలరారే శ్రీశైలంలో– నల్లమల నాలుగు నదులు, అరవై కోట్ల తీర్థరాజాలు, పరాశర, భరద్వాజాది మహర్షుల తపోవన సీమలు, చంద్ర కుండ, సూర్యకుండాది పుష్కరిణులు, స్వర్ణవేదులైన లతలు, వృక్షసంతతులు, అనేక లింగాలు, అద్భుత ఔషధాలు ఉన్నాయని ప్రతీతి. గిరుల బారులను దాటి శ్రీశైల మల్లన్న సన్నిధికి చేర్చే దారి అత్యంత ఆహ్లాదకరం. పౌరాణిక ప్రశస్తి గుర్తుగా సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు సభక్తికంగా సంస్థాపించిన సద్యోజాతి లింగం, పంచపాడవ లింగాలు పూజలందుకుంటున్నాయి.




**స్థలపురాణం :** మరే క్షేత్రానికీ లేని ప్రత్యేకత శ్రీశైల క్షేత్రానికి ఉంది. పూజారంభంలో సంకల్పంలో శ్రీశైల క్షేత్రానికి ఏ దిశలో కూర్చొని తాము భగవదారాధనచేస్తున్నదీ విధిగా పేర్కొనడం ఈ క్షేత్ర ప్రామాణికతకు నిదర్శనం. బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభివందనం చేస్తూ తన చరణ కింకిణుల సవ్వడితో వేదఘోషను స్ఫురింపజేసే కృష్ణవేణి పాతాళగంగ పేరుతో ఉత్తరవాహినిగా ప్రవహిస్తోందిక్కడ.శ్రీశైలం ఎప్పుడు వెలసిందీ స్పష్టంగా తెలియజేసే ఆధారాల్లేవంటారు. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసాల్లోనూ శ్రీశైల వైభవం స్తుతుల్ని అందుకొంది. సంస్కృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్ర వర్ణనలున్నాయి. ఆయా భాషల కవులు శ్రీగిరిని కీర్తిస్తూ వ్యోమకేశ, హైమవతుల సంధ్యా సుందర నృత్యాన్ని సమనోజ్ఞంగా అభివర్ణించారు. అరవై నాలుగు అధ్యాయాలున్న స్కాందపురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది. ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆదిశంకరులు కొంతకాలం ఇక్కడ తపస్సు చేసి, 'శివానంద లహరి'ని రచించి, మల్లికార్జునుడికి పూజాసుమాలు అర్పించారు. భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. దత్తావతార పరంపరలో భక్తుల పూజలందుకొనే నృసింహ సరస్వతీ స్వామి శ్రీశైల మహత్యాన్ని వివరిస్తూ తన పాదుకల్ని పట్టుకొన్న తంతుడు అనే భక్తుడికి ఈ క్షేత్ర దర్శన భాగ్యాన్ని కలిగించినట్లు 'గురు చరిత్ర' చెబుతోంది. ఆ స్వామీజీ తన అవతారాన్ని సైతం ఇక్కడి పాతాళగంగలో పరిసమాప్తి గావించి, కదలీవనంలో గుప్తరూపంలో ఉన్నట్లు దత్తభక్తులు విశ్వసిస్తారు. కృతయుగంలో హిరణ్యకశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడనీ, త్రేతా యుగంలో రామ చంద్రుడు రావణుణ్ణి వధించిన తరవాత బ్రహ్మహత్యా దోషాన్ని పోగొట్టుకోవడానికి సతీసమేతంగా ఈ క్షేత్రాన్ని దర్శించి, సహస్రలింగాల్ని ప్రతిష్ఠించి, అర్చించాడనీ ప్రతీతి. ద్వాపరయుగంలో పాండవులు సైతం వనవాస కాలంలో ఈ గిరిని దర్శించి లింగప్రతిష్ఠ చేసినట్టు ప్రాచుర్యంలో ఉంది.



**నంది.. శ్రీ పర్వతం గాథాలహరి :** స్కాందపురాణంలో శ్రీశైల ఆవిర్భావానికి సంబంధించిన గాథ ఉంది. శిలాధుడు అనే మహర్షికి నంది, పర్వతుడు అనే ఇద్దరు కుమారులుండేవారు. వారు శివభక్తి పరాయణులు. పరమేశ్వరుణ్ణి ప్రసన్నం చేసుకోవాలనుకుని శివదీక్ష స్వీకరించి, కఠోర తపస్సు చేశారు. వారి భక్తి కైలాసపతి మనస్సును కరిగించింది. స్మరణ మాత్రం చేత ఆపన్నుల భారాల్ని స్వీకరించే మహాదేవుడు ప్రత్యక్షమయ్యాడు. తెరచిన కన్నుల ఎదుట త్రినేత్రుణ్ణి దర్శించిన ఆనందంతో నంది పరవశుడయ్యాడు. పశుపతికి వాహనంగా నిలిచిపోవాలన్న మనోభీష్టాన్ని వ్యక్తం చేశాడు. తాండవప్రియుడు 'తథాస్తు' అనడంతో నందికి నిఖిలేశ్వరుడికి వాహనమయ్యే యోగం సంప్రాప్తించింది. రెండో భక్తుడైన పర్వతుడు సైతం పరమేశ్వర సాక్షాత్కారానికి పరవశుడయ్యాడు. క్షణమాత్ర దర్శనభాగ్యం వల్లనే కొండంత ఆనందం పొందిన పర్వతుడు, దాన్ని శాశ్వతం చేసుకోవాలని సంకల్పించాడు. ఆదిదంపతులైన ఉమామహేశ్వరులు తనపై అన్నివేళలా కొలువుదీరి ఉండాలని కోరుకొని కొండగా మారిపోయాడు. ఆ విధంగా శిలాధుడి రెండో కుమారుడైన పర్వతుడే ఈ శ్రీశైల శిఖరరూపుడని స్కాందపురాణం చెబుతోంది. మొదట్లో శ్రీపర్వతం అని పిలిచేవారనీ, కాలక్రమంలో అది శ్రీశైలంగా మారిందనీ అంటారు.



**మల్లెల రాయుడు :** శ్రీశైలాన వెలసిన లింగాయుతుడైన మహేశ్వరుడికి మల్లికార్జునుడనే వ్యవహారనామం రావడం వెనుక కూడా ఓ ఐతిహ్యం ఉంది. కృష్ణాతీరంలో బ్రహ్మగిరిని రాజధానిగా చేసుకుని చంద్రకేతుడనే రాజు పాలించేవాడు. సంతానార్థి అయిన ఆ రాజుకు లేకలేక చంద్రమతి అనే ఓ అమ్మాయి జన్మించింది. ఆమెను అల్లారుముద్దుగా పెంచే దశలో రాజపురోహితులు జైత్రయాత్రకు ముహూర్తం పెట్టడంతో బలగాలను తీసుకొని ఆయన బయల్దేరాడు. రోజులు నెలలయ్యాయి. నెలలు సంవత్సరాలుగా మారాయి. అయినా బ్రహ్మగిరికి చంద్రకేతుడు తిరిగి రాలేదు. అలా కొన్నేళ్ల తరవాత రాజ్య విస్తరణ కాంక్షకు శాశ్వత విరామాన్ని ప్రకటించిన చంద్రకేతుడు జైత్రయాత్రలో అనంత విజయాల్ని సాధించి రాజధానికి తిరిగి వచ్చాడు. అంతఃపురంలో ప్రవేశిస్తూనే ముగ్ధమోహన కన్య అతని కంటపడింది. అతని మనస్సు చలించింది. బుద్ధి వక్రించింది. విచక్షణ కోల్పోయిన చంద్రకేతుడు ఆ సుందరిని చేపట్టబోయాడు, అది చూసి అతని భార్య వారించింది. ఆ సుందరి సాక్షాత్తూ వారి కుమార్తే అంటూ మొరపెట్టింది. కామాంధుడైన చంద్రకేతుడు భార్య మాటలు వినిపించుకోలేదు. 'వద్దు తండ్రీ నేను నీ వంశాకురాన్ని' అంటూ చేతులు జోడించిన పుత్రికా రత్నాన్నీ కనికరించలేదు. ఏళ్ల తరబడి యుద్ధాల్లో గడిపిన ఆ రాజులో కారుణ్యం హరించుకుపోయింది. కామ వాంఛతో చంద్రమతిని వెంబడించాడు. ఆమె రాజధాని వదిలి, కృష్ణానదిని దాటి కొండల్లోకి పరుగుతీసింది. ఓ గుహలో తలదాచుకొంది. చంద్రకేతుడు ఆమెను తరుముతూ గుహను చేరుకొన్నాడు. గుహ ద్వారం వద్ద మాటువేశాడు. గుహలోని రాజకన్య భూతనాథుడైన పరమేశ్వరుణ్ణి ప్రార్థించి, కామపిశాచగ్రస్తుడైన తన తండ్రి బారి నుంచి రక్షించమంటూ ప్రార్థించింది. వెంటనే శివమహిమ చేత చంద్రకేతుడు ఆకుపచ్చ శిలగా మారిపోయాడు. గుహద్వారం నుంచి అది దొర్లుకొంటూ వెళ్లి పాతాళగంగలో పడింది. ఆ కారణం వల్లనే పాతాళగంగ నీరు ఆకుపచ్చగా కనిపిస్తుందని స్థానికుల విశ్వాసం. గుహ నుంచి బయటకు వచ్చిన చంద్రమతి సమీపంలో ఒక అద్భుత దృశ్యాన్ని దర్శించింది. ఒక గోవు పొదుగు నుంచి వెలువడుతున్న క్షీరధారలో అభిషిక్తమవుతున్న శివలింగాన్ని చూసింది. శివాజ్ఞ మేరకు ఆలయాన్ని నిర్మించి ఆ స్వామిని అనుదినం మల్లెలతో అర్చించేది. ఆమె నిర్మల భక్తికి మెచ్చిన నీలకంఠుడు చంద్రమతి సమర్పించిన మల్లెదండను తన సిగలోని నెలవంకకూ, సురగంగకూ నడుమ అందంగా ధరించాడట. ఆ విధంగా మల్లికార్జునుడన్న వ్యవహారనామంతో ఇక్కడ స్వామి వేంచేసి ఉన్నారని ధార్మికులు విశ్వసిస్తారు.



**భ్రమరమోహనుడు :** మల్లికార్జునుడి హృదయపద్మంలో భ్రమరాంబ కొలువుదీరిన వైనం గురించి ఓ అపురూప గాథ ప్రాచుర్యంలో ఉంది. ఆమె మల్లికార్జునుణ్ణితొలిసారి చూసినప్పుడే శ్మశాన వాసిలా, విరాగిలా కనిపించే ఈశ్వరుడు భువనైక మోహనుడునీ, సత్యశివ సుందరుడనీ గ్రహించి, వరించింది. శివుడి ఆలోచనలు మరోలా ఉన్నాయి. శక్తిని పరీక్షించడం కోసం తన సంకల్పం చేత ఓ భ్రమరాన్ని సృష్టించాడాయన. ఆ భ్రమర పథాన్ని అనుసరిస్తూ అది ఆగిన చోట ఆమెను వివాహమాడగలనని చెప్పాడు. శక్తిఅంగీకరించి, మాయా భ్రమరాన్ని అనుసరించింది. కొంతకాలం తరవాత అది అగిన చోటుకు శక్తి చేరుకొంది. అక్కడ వృద్ధ రూపుడైన వృషభ వాహనుడు ఆమెకు కనిపించాడు. ఆమె భ్రమరాన్ని అనుసరించడంతో యుగాలు గడిచిపోయాయనీ, తనను వార్ధక్యం ఆవరించిందనీ శివుడు తెలిపాడు. వృద్ధమూర్తి అయినా, అన్యుణ్ణి ఆరాధించే ప్రసక్తే లేదని ఆదిశక్తి ఖండితంగా చెప్పేసింది. అప్పుడు శంకరుడు ఆమెను తన హృదయపద్మంలో నిలిపి భ్రమరాంబికగా స్వీకరించాడని అంటారు.



**చరిత్రలోకి వెళ్తే :** క్రీస్తుపూర్వం నుంచి అనేక రాజవంశాలు శ్రీశైలాన్ని సేవించినట్లు శిలాశాసనాలు, ఇతర చారిత్రక ఆధారాలు వర్ణిస్తున్నాయి. ఇక్ష్వాకులు, శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్లవులు, రాష్ట్రకూటులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర సామ్రాజ్యాధీశులు, భ్రమరాంబికా సమేతుడైన మల్లికార్జునుణ్ణి దర్శించి, ఆలయ ప్రాకారాలు నిర్మించి, అశేష వస్తుసంపదలు సమర్పించినట్లు ఆధారాలున్నాయి. బౌద్ధయుగంలో మహాయానానికి పూర్వం నుంచీ ఈ ఆలయం ప్రాచుర్యంలో ఉందని తెలుస్తోంది. చైనా యాత్రికుడు హ్యూయన్‌త్సాంగ్ గ్రంథంలో శ్రీశైలం ప్రసక్తి ఉంది. ఆలయ పూర్వ చరిత్రకు సంబంధించి 14 శతాబ్దానికి చెందిన కాకతీయ ప్రతాప రుద్రుడి శాసనమే ప్రాచీనమైనది. అది ప్రస్తుతం చెన్నైలోని మ్యూజియంలో ఉంది. ఆరో శతాబ్దంలో కదంబ మయూర వర్మ ఈ ప్రాంతాన్ని పాలించారు. ఏడో శతాబ్దంలో చాళుక్యులూ, ఆ తరవాత పదో శతాబ్దం వరకూ రాష్ట్రకూటులూ శ్రీశైల ప్రాంతాన్ని పరిపాలించారు. తరచూ సంభవించిన యుద్ధాల తరవాత ఈ క్షేత్రం వెలనాటి ప్రభువుల అధీనంలోకి వచ్చింది. 11వ శతాబ్దంలో ఆరో విక్రమాదిత్యుని మరణానంతరం ఇక్కడ కాకతీయుల ఏలుబడి ఆరంభమైంది. తెలుగు మాట్లాడే ప్రాంతాలు ఏకీకృతమై కాకతీయ సామ్రాజ్యం వెలసిన తరవాత, శ్రీశైల ప్రభ ప్రవర్ధమానమైంది. గణపతి దేవుడు, రుద్రమాంబ, ప్రతాపరుద్రుల కాలంలో ఈ క్షేత్రం అభివృద్ధి చెందింది. అనంతరం రెడ్డి రాజుల కాలంలో పోలయ వేమారెడ్డి ప్రాభవంలో శ్రీశైలం మరింత అభివృద్ధి చెందింది. తరవాత విజయనగర రాజుల కాలంలో రెండో హరిహరరాయలు ఆలయానికి దక్షిణ గోపుర ద్వారాన్నీ, ముఖమంటపాన్నీ నిర్మించారు. శ్రీకృష్ణదేవరాయలు శ్రీశైలానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించి, తన దేవేరులైన తిరుమల దేవి, చిన్నమదేవిలతో ఈ క్షేత్రాన్ని దర్శించారు. దేవాలయ ప్రధాన ద్వారం వద్ద గాలిగోపురాన్ని నిర్మించారు. 1677లో మరాఠా వీరకిశోరమైన ఛత్రపతి శివాజీ ఉత్తరం వైపున గాలిగోపురాన్ని నిర్మించారు. ఇక్కడే ఆయనకు జగన్మాత దర్శనమిచ్చి వీరఖడ్గాన్ని ప్రసాదించిందని ప్రతీతి. 1996లో దేవస్థానం వారు పడమట గోపురాన్ని నిర్మించి, దీనికి బ్రహ్మానందరాయ గోపురమని పేరు పెట్టారు.విదేశీ మతదురహంకార శక్తుల దండయాత్రలకు ఈ ఆలయం గురికాకపోవడం అలా ఉంచితే, ఎందరో ముస్లిం పాలకులు ఈ ఆలయాన్ని పవిత్రధామంగా భావించి, మల్లికార్జునుడికి మాన్యాలూ, ఆస్తులూ సమర్పించడం మరింత విశేషం. ఔరంగజేబు కాలంలో దావుద్ ఖాన్ అనే సేనాని కర్నూలు జిల్లాను జాగీరుగా పొందాడు. అతని సోదరులు ఇబ్రహీం ఖాన్ ఈ క్షేత్రాన్ని అభివృద్ధి చేశాడు.

ఈస్టిండియా కంపెనీ వారి అధికార కాలంలో ఈ ఆలయ నిర్వహణను పుష్పగిరిమఠం స్వీకరించింది. 1929లో ప్రత్యేకమైన మేనేజ్‌మెంట్ బోర్డు రూపొందింది. స్వాతంత్ర్యానంతరం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో ఈ నీలకంఠ నిలయం నిత్యోత్సవధామంగా భక్తావళిని అనుగ్రహిస్తోంది.



**ఇక్కడ చూడాల్సినవెన్నో...** అనేక ప్రత్యేకతలున్న శ్రీశైల ఆలయానికి నాలుగు ప్రధాన ద్వారాలున్నాయి. ప్రకాశంజిల్లాలో త్రిపురసుందరి వెలసిన త్రిపురాంతకాన్ని తూర్పు ద్వారంగానూ, మహబూబ్‌నగర్ జిల్లాలో జోగులాంబ విరాజిల్లే శక్తిపీఠమైన ఆలంపూర్ పశ్చిమ ద్వారంగానూ, కడప జిల్లాలో సిద్ధేశ్వరుడు కొలువుతీరిన సిద్ధవటం దక్షిణద్వారం గానూ, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఉమామహేశ్వరాన్ని ఉత్తర ద్వారంగానూ భావిస్తారు. ఇవి కాకుండా – ఆగ్నేయంలో పుష్పగిరి క్షేత్రం, నైరుతిలో సోమశిల క్షేత్రం, వాయువ్యంగా సంగమేశ్వర క్షేత్రం, ఈశాన్యంలో ఏకేశ్వర క్షేత్రం ఉన్నాయి. శ్రీశైలాన్ని అనేక క్షేత్రాల సమాహారంగా భావిస్తారు. గిరిపంక్తుల్ని దాటి వెళ్తుంటే ఆలయానికి ఎనిమిది కిలో మీటర్ల దూరంలో శిఖరేశ్వరం దర్శనమిస్తుంది. శ్రీశైల శిఖరదర్శనం సర్వపాపహరణమని భక్తులు విశ్వసిస్తారు. అదేవిధంగా కుంభాకారుడు కేశప్పను స్వర్ణలింగ రూపంలో శివుడు అనుగ్రహించిన హటకేశ్వరం, ఆదిశంకరులు పావనం చేసిన పాలధార, పంచధారలు, తన జననీ జనకుల్ని దర్శించవచ్చిన వారి మోక్షార్హతను నిర్ధరించే సాక్షి గణపతి, కుంతీసుత మధ్యముడైన భీమసేనుడి గదాఘాతంతో ఏర్పడిందని భావించే 'భీముని కొలను' ఇలా శ్రీశైల యాత్రలో విధిగా సందర్శించాల్సిన ప్రదేశాలు ఎన్నో ఉన్నాయి.ఘంటా, విభూతి, సారంగభావ, నందుల, భీమశంకర మఠాలుబీ అలాగే మల్లమ్మ పన్నీరు, పశుపతినాథలింగం, గోగర్భం, విశ్వామిత్ర మఠాలు కూడా ప్రసిద్ధి చెందాయి. బ్రహ్మంగారి కాలజ్ఞానంలో ఇక్కడి నందీశ్వరుడి ప్రస్తావన ఉంది. 'శనగల బసవన్న' అని పిలిచే ఈ పశుపతి వాహనం, కలియుగాంతంలో పెద్ద రంకె వేస్తాడని కాలజ్ఞాన కర్త పేర్కొన్నారు.



**ధూళిదర్శనం :** శ్రీశైల ఆలయాన్ని వీరశైవులు అత్యంత పవిత్రమైందిగా భావిస్తారు. కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన లింగధారులు ఇక్కడి విభూతి సుందరుణ్ణి విధిగా అర్చిస్తారు. అంతేకాదు, ఏ ఆలయంలోనూ లేని మరో ప్రత్యేకత శ్రీశైలంలో కనిపిస్తుంది. మల్లికార్జునుడికి పూజాదికాలు నిర్వహించే పవిత్ర బాధ్యతను వీరశైవార్చకులు, భ్రమరాంబను అర్చించే పుణ్యవిధిని బ్రాహ్మణులు నిర్వర్తించడం ఈ ఆలయంలో మాత్రమే గోచరించే సంప్రదాయం. శివపార్వతుల కల్యాణాన్ని ఆరాధ్యులు జరిపించడం మరో విశేషం. పరివార దేవతలకూ, ఉత్సవమూర్తులకూ వస్త్రాలంకరణ చేసే విధిని చెంచులు నిర్వహిస్తారు. శ్రీశైలంలో మరో ప్రత్యేకత 'ధూళి దర్శనం' పాదప్రక్షాళనతో పనిలేకుండా ఆలయంలోకి నేరుగా ప్రవేశించి, ఆర్తితో శివుణ్ణి ఆలింగనం చేసుకొనే ఆత్మీయ దృశ్యం ఈ ఆలయంలో కనిపిస్తుంది.



**యాత్రా ఫలం :** శ్రీశైల క్షేత్రదర్శనం అత్యంత శుభఫలితాలనిస్తుందని పేర్కొనే భక్తులు అనేకులున్నారు. కురుక్షేత్రంలో లక్షలకొద్దీ దానాలు చేస్తే, గంగలో రెండువేల సార్లు మునిగితే, నర్మదా తీరంలో అనేక సంవత్సరాలు తపస్సుచేస్తే, కాశీక్షేత్రంలో లక్షలాది సంవత్సరాలు నివసిస్తే లభించే పుణ్యం శ్రీశైల క్షేత్రాన్ని ఒక్కసారి దర్శించడం ద్వారా పొందగలమని ధార్మికులు విశ్వసిస్తారు. తెలుగు, సంస్కృతం, కన్నడ భాషల్లో వెలువడిన అనేక కావ్యాల్లో శ్రీశైలం సుమనోహరంగా వర్ణితమైంది. పాల్కురికి సోమనాథుడు రచించిన 'పండితారాధ్య చరిత్ర'నూ, ఆది శంకరుల 'శివానందలహరి'నీ వాటిలో ప్రముఖంగా పేర్కొనవచ్చు. మల్లికార్జునుడికి మహారుద్రాభిషేకాన్నీ, ఆదిశంకర ప్రతిష్ఠిత శ్రీచక్రం పై కొలువైన భ్రమరాంబికకు కుంకుమపూజనీ జరిపించడం సర్వమంగళకరం, సకలైశ్వర్యప్రదాయకమని భక్తులు విశ్వసిస్తారు. శ్రీశైల క్షేత్ర సమీపంలో కృష్ణవేణి మీద నిర్మితమైన శ్రీశైలం డ్యామ్ బహుళార్థ సాధక ప్రయోజనాలనందించే ఆధునిక దేవత అని మన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేర్కొన్నారు. మహాశివరాత్రి, శరన్నవరాత్రుల సందర్భంలో ఈ క్షేత్రంలో నేత్రపర్వంలా నిర్వహించే ఉత్సవాల్లో పాల్గొనడానికి ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు. మల్లికార్జున లింగాన్ని అర్చించి, పరమేశ్వరి భ్రమరాంబికను సేవించి శ్రీశైల యాత్రలో పునీతులవుతారు.



**ఇలా చేరుకోవచ్చు :** శ్రీశైలక్షేత్రం ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతం కర్నూలు జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి 214 కి.మీ. దూరంలోని క్షేత్రాన్ని బస్సు లేదా ప్రైవేటు వాహనాల ద్వారా చేరుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పలు బస్సు సర్వీసులు ఉన్నాయి.

## కల్పసూత్రాలు



భారతదేశ సంస్కృతి సమస్తం వివిధ రకాల ధర్మాలమీద నిర్మించబడింది. అందుకే 'ధర్మో రక్షతి రక్షితః' అనేది భారతదేశ నినాదం అయింది. అంటే, ధర్మాన్ని రక్షించండి, దానిచేత రక్షించబడండి అని అర్థం. 'ధృ' అనే సంస్కృత ధాతువునుండి 'ధర్మ' అనే పదం పుట్టింది. దీనికి 'కలిపి వుంచు' లేదా 'నిలబెట్టు' అని అర్థం. అసలు ఈ ధర్మాలు అంటే ఏంటి..? ఇవి ఎప్పటివి..? ఎవరు రచించారు ..? వేదకాలంలో వీటికి ప్రాముఖ్యత వుందా..? ఇలాంటి విషయాల గురించిన వివరణే ఈ వ్యాసం..! భారతదేశంలో ప్రతి మనిషి పాటించాల్సిన నాలుగు ధర్మాలు, బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, సన్న్యాసాలు. వీటినే ఆశ్రమ ధర్మాలు అంటారు. ఇవి మనిషి జీవితంలో ఎదురయ్యే నాలుగు దశలు. మనిషి, బ్రహ్మచర్యాశ్రమం లో బ్రహ్మచారిగా ఇంద్రియ నిగ్రహాన్ని పాటించి, తల్లిదండ్రులను విడిచిపెట్టి, గురువు ఇంటిదగ్గరే వుండి, గురువుకు సేవలు చేస్తూ విద్యాభ్యాసం చెయ్యాలి. విద్యాభ్యాసం పూర్తైన తర్వాత, గురువు అనుమతితో, ఒక యోగ్యురాలైన కన్యను పెళ్ళిచేసుకోవడం ద్వారా బ్రహ్మచర్యాశ్రమంలోనుండి గృహస్థాశ్రమంలో ప్రవేశించాలి. అందులో పంచ యజ్ఞాలను ఆచరిస్తూ, నిత్య నైమిత్తిక కర్మలను నిర్వర్తిస్తూ, గృహస్థు ధర్మాన్ని సమర్థవంతంగా నిర్వహించి, తన సంతానానికి పెళ్ళిళ్ళు జరిపించి, మనుమ సంతానంతో గడిపిన తర్వాత, భార్యతో సహా అడవులకు వెళ్ళి వానప్రస్థ ఆశ్రమాన్ని ప్రారంభించాలి. ఆపైన లౌకిక జీవితంతో అనుబంధాన్ని విడిచిపెట్టి, సన్న్యాసాశ్రమాన్ని స్వీకరించి ఇంద్రియాలను అదుపులో పెట్టుకుని, భిక్షాటన చేస్తూ, మోక్షగామియై పూర్తిగా దైవచింతనలో పారమార్థిక జీవితాన్ని గడపాలి. వీటిలో మరలా ఒక్కొక్క ఆశ్రమధర్మానికి విడివిడిగా మనిషి పాటించాల్సిన అనేక ధర్మాలను చెప్పియున్నారు.వేద వ్మాయంలో శిక్ష, వ్యాకరణం, ఛందస్సు, నిరుక్తం, జ్యోతిష్యం, కల్పం అనేవి ఆరుశాస్త్రాలు. వీటినే షడంగాలు అంటారు. వీటిలో మొదటి నాలుగు శాస్త్రాలు, వేదాలను చదివే జ్ఞానాన్ని ఇస్తే, ఐదవదైన జ్యోతిష్య శాస్త్రం ఖగోళవిజ్ఞానాన్ని ఇస్తుంది.

# ముఖ్యమంత్రికి సమస్యల స్వాగతం



- ఆంధ్రాలో కలిపిన ఐదు గ్రామ పంచాయతీల కోసం చొరవ తీసుకోవాలి
- రామాలయ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి
- వాజేడు, వెంకటాపురం మండలాలను భద్రాచలం రెవిన్యూ డివిజన్ లో కలపాలి
- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులను, సిబ్బంది, పరికరాలను ఏర్పాటు చేయాలి
- ట్రైబల్ బిఈడి కాలేజీను ఆధునికరించాలి
- భద్రాచలం ముంపుకు గురికాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి
- ఏజెన్సీ ట్రైబల్ మెడికల్ కాలేజీ ను ఏర్పాటు చేయాలి
- ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చొరవ తీసుకోవాలి
- రామాలయ పాలకమండలి ఏర్పాటు చేయాలి
- భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి
- భద్రాచలం పట్టణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలి
- నిరుపేదలకు సొంత ఇల్లు, రేషన్ కార్డులు తక్షణమే మంజూరు చేయాలి
- కోనో కార్పస్ చెట్లను రాష్ట్రవ్యాప్తంగా తీసివేయాలి

**(పూనెం ప్రదీప్ కుమార్-ప్రశ్న న్యూస్ బ్యూరో)**





తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి హోదాలో అనుముల రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు నేడు విచ్చేయడం సంతోషకరం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అత్యధికంగా నష్టపోయిన ప్రాంతం భద్రాచలం. ఈ భద్రాచలం ప్రాంతాన్ని గత పాలకులు ఏ మాత్రము పట్టించుకున్న పాపాన పోలేదు. ముఖ్యమంత్రి హోదాలో ప్రతి సంవత్సరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు తేవాల్సిన ఆనవాయితీని కూడా తుడిచిపెట్టి తమ సొంత ఏజెండాతో ముందుకు సాగారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పెద్దలు. తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన ఖరారైన నేపద్యంలో భద్రాచలం ప్రాంత వాసులకు కొంతమేరకు ఊరట కలిగే విధంగా అభివృద్ధి కోసం పలు హామీలను ఇస్తారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులుగా పనిచేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు సైతం గత రెండు రోజుల క్రితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో భద్రాచలం అభివృద్ధికి, రామాలయ అభివృద్ధి కోసం పూర్తి నివేదికలు తెప్పించుకొని రివ్యూ నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలు అనేక సమస్యలను పరిష్కరించవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమస్యలతో స్వాగతం పలకనున్నారు. రాష్ట్ర విభజనలో భద్రాచలం నియోజకవర్గంలోని మూడు మండలాలు కూనవరం, వి ఆర్ పురం, చింతూరు మండలాలు పూర్తిగా, భద్రాచలం గ్రామపంచాయతీ మినహా మండలం మొత్తం ఆంధ్ర రాష్ట్రంలో కలపడం జరిగింది. భద్రాచలం అభివృద్ధి కోసం సెంటు ప్రభుత్వ భూమి లేని పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రాలో కలిపిన కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, ఎటపాక, గుండాల, పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిపే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు అనే నినాదంతో చేసిన పోరాటాల ఫలితంగా భద్రాచలం పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఉంచారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం భూములు పూర్తిగా ఆంధ్రాలోకి వెళ్లిపోవడం చాలా ఇబ్బందికరంగా మారింది. దేవాలయ, భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం సెంటు భూమిలేని పరిస్థితి ఏర్పడింది. జిల్లాల పునర్విభజనలో వాజేడు, వెంకటాపురం మండలాలను ములుగు జిల్లాలో కలిపి భద్రాచలం రెవిన్యూ డివిజన్ పరిధిని మరింత దిగజార్చారు. దీనివలన భద్రాచలం నియోజకవర్గం ఐదు మండలాలతో, రెవిన్యూ డివిజన్ నియోజకవర్గంలో మూడు మండలాలకే పరిమితమైంది. అశాస్త్రీయమైన విభజన వలన అన్ని విధాలుగా భద్రాచలం పట్టణం, నియోజకవర్గం పూర్తిస్థాయిలో నష్టపోయింది. దక్షిణ భారతదేశంలోని అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని కొలుస్తారు. కానీ అభివృద్ధిలో మాత్రం పూర్తిగా వెనకేశారు. పోలవరం ముంపు వలన బ్యాక్ వాటర్ నిలిచిపోవడంతో భవిష్యత్తులో భద్రాచలం పట్టణానికి, రామాలయానికి తీవ్ర ముప్పు పొంచి ఉంది. రామాలయం భద్రాచలం పట్టణం పూర్తిస్థాయిలో ముంపుకు గురికాకుండా ఉండాలంటే భద్రాచలం పట్టణం చుట్టూరా పటిష్టమైన భారీ కరకట్ట ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అపర భగీరథుడు గా పిలిచే తుమ్మల నాగేశ్వరరావు గతంలో భద్రాచలం కరకట్ట ఏర్పాటు చేయడం ఈ ప్రాంతం ముంపు నుండి కొంతమేరకు కాపాడుతుంది అనేది వాస్తవం. భద్రాచలం వస్తున్న ముఖ్యమంత్రి పటిష్టమైన కరకట్ట ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇతర దేవాలయాలను అభివృద్ధి చేస్తూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని నిర్లక్ష్యంగా పూర్తిగా పట్టించుకోకుండా వ్యవహరించింది. దీనివలన రామాలయ ఔన్నత్యం, ప్రాశస్తం దెబ్బతిన్నదనేది వాస్తవం. వరదల వలన ముంపు ఏర్పడితే వచ్చి పరామర్శించిన గత ముఖ్యమంత్రి కేసీఆర్ 100 కోట్ల రూపాయల నిధులు ఇస్తామని ఒకసారి వెయ్యి కోట్ల రూపాయల నిధులతో భద్రాచలం పట్టణాన్ని, రామాలయాన్ని అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీని సైతం రాముల వారి సాక్షిగా తుంగలో తొక్కారు. దీనివలన ఈ ప్రాంత ప్రజల మనోభావాలు పూర్తిగా దెబ్బతిన్నాయనేది జగమెరిగిన సత్యం. తక్షణమే రామాలయ అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయల నిధులను, భద్రాచలం ప్రాంత అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం 1000 కోట్ల రూపాయల నిధులను కేటాయించి ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. భద్రాచలం రామాలయం, పర్ణశాల ఆలయాలను త్వరితగతిన అభివృద్ధి చేయాలి. భద్రాచలం రామాలయానికి పాలకమండలి లేక పది సంవత్సరాల పైనే అయింది. పాలకమండలి లేకపోవడంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు, ఆలయ అభివృద్ధికి ఆటంకంగా మారింది. తక్షణమే భద్రాచలం ఆలయానికి పాలకమండలని ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజన, గిరిజనేతర ప్రజలకు, నిరుద్యోగులకు ప్రతి మండలంలో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని హుందాగా జీవించేందుకు వారికి ప్రభుత్వం చేయూతనందించాలి. భద్రాచలం పట్టణంలో ఏజెన్సీ ట్రైబల్ మెడికల్ కాలేజీను ఏర్పాటు చేయాలి. ఆసియా ఖండంలోని ఉన్న ఏకైక ట్రైబల్ బిఈడి కాలేజీ సమస్యలతో సతమతమవుతున్నది. ఉన్నత విద్యను అభ్యసించి, బోధించేందుకు ప్రతిష్టాత్మకమైన అన్ని వసతులతో ట్రైబల్ బిఈడి కాలేజ్ ను పునర్నిర్మించాలి. ఏజెన్సీ ప్రాంతానికి తలమానికంగా ఉన్న భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రెండు వందల పడకలతో ఉన్నది. కానీ పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది కొరత వేధించడం అనేక సమస్యలకు దారితీస్తున్నది. తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం ప్రాంతంలోని ప్రతి మండలంలో వంద పడకల ఆసుపత్రులను ఏర్పాటు చేసి, ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ప్రాంత నిరుపేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని, ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి సొంత ఇంటిని ఏర్పాటు చేయాలని, కొత్త రేషన్ కార్డులు అందరికీ మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హరితహారం కార్యక్రమంలో ఏర్పాటుచేసిన కోనో కార్పస్ మొక్కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యావరణ పరిరక్షణ కోసం, భవిష్యత్ తరాల ఆరోగ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా మొక్కలను తక్షణమే నరికి వేయాలి.కోన కార్పస్ మొక్క అనేది తెలంగాణ రాష్ట్రంలో లేకుండా తగు చర్యలు తీసుకోవాలి. ఇలా అనేక సమస్యలతో భద్రాచలం ప్రాంతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమస్యల స్వాగతం పలుకుతుంది. ప్రజల ఆకాంక్షను, కోరికను గౌరవించి ప్రజలకు కావాల్సిన మేలులను అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కవిత అనవసరంగా మాట్లాడుతున్నారు: మంత్రి సీతక్క



**హైదరాబాద్: (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై మంత్రి ధనసరి సీతక్క ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కవిత అనవసరంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మహిళలను కాంగ్రెస్ నుంచి దూరం చేయాలని కవిత ప్రయత్నిస్తున్నారని, జీవో నెం 3కి వ్యతిరేకంగా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆ జీవో ఇచ్చింది కేసీఆరేనన్న విషయాన్ని కవిత గుర్తించాలని హితవు పలికారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం ఆపి, ప్రజల కోసం ఆలోచించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే సీఎం అవ్వాలని కవిత భావించారని సీతక్క ఆరోపించారు. కానీ బీఆర్ఎస్ ఓడిపోవడంతో కవిత ఆశలు అడియాసలయ్యాయని ఎద్దేవా చేశారు. మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తోందని అన్నారు.

## మీ భర్తలు మోదీ పేరెత్తితే ఆ రాత్రి వారికి భోజనం పెట్టొద్దు..

### - మహిళలకు ఢిల్లీ సీఎం సూచన



**హైదరాబాద్: (ప్రశ్న న్యూస్)** మహిళా సాధికారత కోసం తమ ప్రభుత్వం ఎంతో చేసిందని ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ తెలిపారు. మహిళలందరూ తమ కుటుంబసభ్యులతో ఆప్‌కు ఓటేయించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం నగరంలో మహిళా సమ్మాన్ సమారోహ్ పేరిట జరిగిన టౌన్‌హాల్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. “అనేక మంది పురుషులు ఈ మధ్య మోదీ పేరు జపిస్తున్నారు. ఈ పరిస్థితిని మీరే (మహిళలు) చక్కదిద్దాలి. మీ భర్తలు మోదీ పేరెత్తితే వారికి రాత్రి భోజనం పెట్టొద్దు. కుటుంబ సభ్యులు ఆప్‌కు ఓటేసేలా మీ మీద వారితో ఒట్టు వేయించుకోండి. బీజేపీకి మద్దతు ఇస్తున్న మహిళలకు మీ సోదరుడు కేజ్రీవాల్ గురించి చెప్పండి. నేను వాళ్లకు ఎప్పటికీ అండగా ఉంటానని వివరించండి” అని మహిళలకు కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. “నేను ఉచిత విద్యుత్, ఉచిత బస్ టిక్కెట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేయండి. ఇప్పుడు నేను 18 ఏళ్లు పైబడ్డ మహిళలందరికీ నెలనెలా రూ. 1000 ఇస్తున్నాను. మరి బీజేపీ మహిళలకు ఏం చేసింది? బీజేపీకి ఓటు వేయాల్సిన అవసరం ఏముంది?” అని ఆయన ప్రశ్నించారు. మహిళా సాధికారత పేరిట దేశంలో మోసాలు జరుగుతున్నాయని కేజ్రీవాల్ అన్నారు. “ఈ పార్టీలు ఏదొక మహిళకు ఓ పోస్టు ఇచ్చి మహిళలందరూ సాధికారత సాధించారని చెప్పుకుంటున్నాయి. మహిళలకు అధికారం వద్దని నేను అనట్లేదు. వాళ్లకు పెద్ద పోస్టులు, టిక్కెట్స్ రావాల్సిందే. వాళ్లకు అన్నీ అందాలి. అయితే, ఇద్దరో నలుగురో మహిళలు ఈ ప్రయోజనాలు పొందితే మిగతా వారి పరిస్థితి ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. తమ కొత్త పథకం ‘ముఖ్యమంత్రి మహిళా యోజన సమ్మాన్’తోనే మహిళలకు నిజమైన సాధికారత వస్తుందని అన్నారు. ఈ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద మహిళా సాధికారత కార్యక్రమమని చెప్పారు.

# మల్కాజిగిరి పార్లమెంటు బిజెపి పార్టీలో లుకలుకలు

### - పార్టీ ముఖ్య నాయకులను కావాలనే కలవని ఈటెల - బిజెపి పార్టీని డ్యామేజ్ చేసేలా ఈటెల పోకడ.?

### - మల్కాజిగిరి పార్లమెంటులో తన వాళ్లకే ప్రాధాన్యమిస్తున్న వైనం - హుజురాబాద్ లో ఓడిన ఈటెల మల్కాజిగిరి లో గెలిచేనా.?



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిగా ఈటెల రాజేందర్ ను అధిష్టానం ప్రకటించాక మల్కాజిగిరి పార్లమెంటు బిజెపి పార్టీలో సీనియర్లను కలుసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇంతవరకు మల్కాజిగిరి పార్లమెంటు స్థానం నుండి పోటీలో ఉన్న మురళీధర్ రావు, వీరేందర్ గౌడ్ మరి ఎందరో సీనియర్ నాయకులను ఈటెల రాజేందర్ ఇప్పటికీ కలుసుకోకపోవడం చూస్తుంటే పార్టీలో అంతర్గత విభేదాలు లుకలుకలు ప్రారంభమయ్యాయని బిజెపి సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.ఉప్పల్ నియోజకవర్గ పార్టీలోని ముఖ్య నాయకులు వీరేందర్ గౌడ్ మాట వినేవారు చాలామంది నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ఇప్పటివరకు బిజెపి సీనియర్ నాయకులను కానీ బిజెపి పార్టీ ముఖ్య నేతలను కానీ ఈటెల రాజేంద్ర కల్వకపోవడం చూస్తుంటే బిజెపి పార్టీలో అంతర్గత కుమ్ములాటలు లోలోపల కొనసాగుతున్నాయని, ఈటెల రాజేందర్ కు మల్కాజిగిరి టికెట్టు కేటాయించడంతో పార్టీకి చాలామంది నాయకులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారని అలాంటివారిని రాజేందర్ ఇప్పటివరకు కలుపుకోకపోవడం చూస్తుంటే ఈటెల రాజేందర్ కు గెలుపు కష్టమే అనిపిస్తుందనీ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారత దేశంలోనే అతిపెద్ద పార్లమెంటు స్థానమైన మల్కాజిగిరి పార్లమెంటులో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి చెప్పుకోదగ్గ ఓట్లు పడకపోవడం, ఇప్పుడు హుజురాబాద్ లో ఓడిపోయి పార్టీ సీనియర్లను కాదని మల్కాజిగిరి పార్లమెంటు స్థానానికి సంబంధంలేని ఈటెల రాజేందర్ కు అధిష్టానం టికెట్టుకేటాయించడం చూస్తుంటే మల్కాజ్గిరి స్థానాన్ని బిజెపి పార్టీ గెలుచుకుంటుందా.? ఓటమి చెందుతుందా.? అని పార్టీ కార్యకర్తలే ప్రశ్నించుకుంటున్నారు. ఈటెల రాజేందర్ బీఆర్ఎస్ పార్టీలో నుంచి బిజెపి పార్టీలో చేరాక పార్టీలో చాలామంది సీనియర్లు పార్టీకి దూరమయ్యారని మల్కాజిగిరి లో కూడా ఇదే రాజకీయం ఈటెల రాజేందర్ చేయడం చూస్తుంటే బిజెపి పార్టీ నష్టపోక తప్పదని పార్టీ కార్యకర్తలు ముచ్చటించుకుంటున్నారు. మల్కాజిగిరి పార్లమెంటు స్థానం లో బిజెపి పార్టీ గెలిస్తే రాష్ట్ర మొత్తంలో బిజెపి పార్టీకి బలం ఏర్పడుతుందని, అలాకాకుండా పార్టీలో అంతర్గత కుమ్ములాటలు కొంతమందిని కలుపుకొని సీనియర్లను జూనియర్లను కాదని, ఈటెల రాజేందర్ కొంతమంది నాయకులతోనే రాజకీయం చేస్తానంటే మాత్రం ఇక్కడ పార్టీకి నష్టం వాటిల్లక తప్పదని, బిజెపి పార్టీలోకి ఈటెల రాజేందర్ వచ్చాక ఇతర పార్టీల నుంచి ఏ నాయకుడైన తీసుకోవచ్చారా అని ప్రశ్నిస్తున్నారు.

మల్కాజిగిరి పార్లమెంటు స్థానంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న వీరేందర్ గౌడ్, మురళీధర్ రావుని కాదని ఇక్కడ నాయకులతో సంబంధం లేని ఈటల రాజేందర్ కు టికెట్ అధిష్టానం కట్టబెట్టడంతో పార్టీలోని నాయకులు కార్యకర్తలు ఏమి చేయాలో తోచక పార్టీ నాయకులకు తమ బాధను చెప్పుకోలేక ఆవేదనతో కుమిలిపోతున్నారని వర్గాలను సృష్టించి కొంతమందిని కావాలని పక్కన పెడుతున్నారని ఇలా చేయడం వల్ల పార్టీకి నష్టం వాటిల్లక తప్పదని చెబుతున్నారు. ఇప్పటికైన పార్టీలోని అంతర్గత విభేదాలను పక్కనపెట్టి అందరిని కలుపుకొని పోయి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అలా కాకుండా ఒంటెద్దు పోకడతో ఈటెల రాజేందర్ పోతే బిజెపి పార్టీకి నష్టం వాటిల్లక తప్పదని పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588